

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 3-9-2025 పేజీలు : 24



## విశాఖ త్వరలోనే

# టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియా..!




2వ పేజీలో



## మహానేతకు నివాళ్లు

వార్తలు లోపలిపేజీల్లో

## భీమిలి తహశీల్దార్ కార్యాలయంలో

# రికార్డు ట్యాంపరింగ్..!

- రెండెకరాల పట్టాకు 7ఎకరాల పరిహారం
- కొత్తవలస జగనన్న లే అవుట్‌లో రెవెన్యూ అధికారుల చేతివాటం
- కోట్ల రూపాయల కుంభకోణం
- ఫిర్యాదులు అందినా చేతులెత్తేసిన జిల్లా కలెక్టర్
- ఆరుగురు ఎస్సీ లబ్ధిదారుల డి పట్టాలు ట్యాంపరింగ్
- దళితుల భూములు అప్పన్నంగా మింగేసిన తహశీల్దార్లు
- బీనామీల పేరుతో దళితుల భూములు ట్యాంపరింగ్




(విశాఖ సిటీ)మేజర్ న్యూస్

2వ పేజీలో

### అదానీ గంగవరం పోర్ట్ ఆగస్టులో రికార్డు స్థాయిలో

## నౌకల నిర్వహణతో కొత్త బెంచ్‌మార్క్



2వ పేజీలో

### ఘనంగా ఉప ముఖ్యమంత్రి

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

వార్తలు లోపలిపేజీల్లో



# విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియా..!

**●విశాఖ అభివృద్ధి నాదే బాధ్యత..! ●ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ●ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్ గా ఏపీ ●ఈస్ట్ కోస్ట్ లో ఏపీనే అగ్రస్థానం ●కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలు హాజరు ●విశాఖ పోర్టు కనెక్టివిటీ కు మాస్టర్ ప్లాన్ ●ముఖ్యమంత్రి చంద్రబాబు**

**మేజర్ న్యూస్ :విశాఖపట్నం**

ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ మారబోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.విశాఖలో నిర్వహించిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈస్ట్ కోస్ట్ లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని దీనిని మరింతగా ముందుకు తీసుకు వెళ్లేందుకు పాలసీ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.లాజిస్టిక్స్ కార్పొరేషన్ ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా లాజిస్టిక్స్ యూనివర్సిటీ కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.లాజిస్టిక్స్ పార్కులకు కూడా ప్రధానిగా ఇవ్వనున్నట్లు తెలిపారు.జీఎస్ డిపి లో లాజిస్టిక్స్ రంగం మూడు శాతానికి చేరుకునేలా పెంచుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అలాగే కొన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు విజిఎఫ్ కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.అదేవిధంగా ప్రతి పోర్టుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలియజేశారు.విశాఖ,అమరావతి, తిరుపతి తోపాటురాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను ఎయిర్ కార్గో కు అనుకూలంగా మారుస్తామని వెల్లడించారు.విశాఖ నగరం త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియా గా మారునుందని పేర్కొన్నారు.దీనివలన పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని చెప్పారు.సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందని తెలిపారు.పోర్టు ఆధారిత ఎకనామి పైన ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామని వెల్లడించారు.ఏపీలో ప్రస్తుతం ఆరు పోర్టులు ఉన్నాయని మరో నాలుగు పోర్ట్ లు కూడా త్వరగా నిర్మాణం అవుతాయని అన్నారు.వీటితోపాటు ఫిషింగ్ హార్బర్లు కూడా ఏపీలో అందుబాటులోకి వస్తాయన్నారు.రాష్ట్రంలో ప్రతి యాభై కిలోమీటర్లకు ఓడరేవు ఉండాలన్నదే తమ ఆలోచనని చెప్పారు.ప్రస్తుతం ఏపీలో పోర్టు కార్గో ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం రవాణా అవుతుందని వెల్లడించారు.అలాగే 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువులు కూడా రవాణా అవుతున్నాయని వెల్లడించారు.సముద్ర రవాణా పరంగా ఏపీ రెండో స్థానంలో ఉందన్నారు.వీటికి అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయని చెప్పారు.కాకినాడ చెన్నై మధ్య ఉన్న బకింగ్ హమ్ కెనాల్ రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు.అలాగే ఈ సమ్మిట్ లో పలు అంశాలపై ముఖ్యమంత్రి స్పందించి తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓ లు పాల్గొన్నారు.

# భీమిలి తహాశీల్దార్ కార్యాలయంలో రికార్డు ట్యాంపరింగ్



**విశాఖసిటీ, మేజర్ న్యూస్ :**

నోరున్నోడిదే ఊరు... బలమున్నోడిదే రాజ్యం... అన్న చందంగా ఉంది భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామంలో దుస్థితి. పేదలకు ఇచ్చిన డి. పట్టాలతో పెద్దలకు లబ్ధి చేకూర్చిన రెవెన్యూ అదికారుల తీరు అచ్చం అలాగే ఉంది. 2020సంవత్సరంలో అప్పటి వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం జగనన్న ఇల్లు పేరుతో పేదల దగ్గర నుండి బలవంతంగా డి.పట్టా భూములను లాక్కుంది. ఇలా లాండ్ పూలింగ్ చేసిన భూముల్లో అనేక అవకతవకలు జరిగాయి. ఈ లెండ్ పూలింగ్ లో తవ్వినకొద్ది అవినీతి బైటకు వస్తున్నానే ఉంది. పేదల భూములను బలవంతంగా లాక్కొని ఇచ్చినంత పుచ్చుకో అని రెవెన్యూ అధికారులు భూముల్లోనుండి సాగుదారులను మెడపట్టుకొని గెంటేశారు. కొంతమంది రైతులకు రావలసిన నష్టపరిహారంలో ప్రభుత్వం,అధికారులు చట్ట ప్రకారం వ్యవహరించలేదు. అమాయక రైతులకు న్యాయం చేయవలసిన గత ప్రభుత్వం అవినీతిని భారీగా ప్రోత్సహించింది. దండించవలసిన ప్రభుత్వం తప్పులు చేయడంతో అధికారులు ఆశలకు రెక్కలొచ్చాయి. కొత్తవలస లాంటి గ్రామాల్లో రైతులకు పట్టాలు ఉన్నప్పటికి న్యాయం చేయడంలేదు. ఒక్క గజం జాగా తీసుకోకుండా న్యాయం కోసం నేటికీ రైతులు పోరాడుతున్నారు. జగనన్న లే-అవుట్ లకు తీసుకున్న లాండ్ పూలింగ్ లో సాగుదారుల నెత్తిన గుద్దేసిన అప్పటి వై.ఎస్.ఆర్.సి.పి, నేడు టిడిపి నాయకులకు మాత్రం కాసుల వర్షం కురిపిస్తుంది. పేదల వద్దకు నష్ట పరిహారం చేరకముందే పెద్దల చేతుల్లోకి చేరిపోయాయి. ఈ కోవకు చెందినదే భీమునిపట్నం మండలం కొత్తవలస భూముల్లో జరిగిన అవినీతి భాగోతం. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు, నాయకులు కాచికాపాడటంలో ఆతర్యం మేమిటో ప్రజలకు అంతుచిక్కడం లేదు. భీమునిపట్నం మండలం, జె.వి.అగ్రహారం సచివాలయం పరిదిలో ఉన్న కొత్తవలసగ్రామం సర్వే నెం. 86లో 14.13శెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని 1982 సంవత్సరంలో మనిషి ఒక్కంటికి 2.00ఎకరాల చొప్పున ఆరుగురు ఎస్సీలకు ఒక బిసి కులానికి చెందిన వ్యక్తులకు డి. ఫారం పట్టాలు ప్రభుత్వం ఇచ్చింది. నాటి నుండి నేటి వరకు పట్టాలు పొందిన లబ్ధిదారుల వారసులే ఫలసాయం చేసుకుని జీవిస్తున్నారు. ఈ భూములు యెర్రమట్టి దిబ్బలను ఆనుకొని, భీమిలి బీచ్ కి దగ్గరలో ఉండటంతో బడాబాబుల కళ్ళు పడ్డాయి. వి.యం.ఆర్.డి.ఎ, రెవెన్యూ అధికారులతో మాట్లాడుకొని జగనన్న లే - అవుట్ పేరుతో పావులు కదిపారు. పేదలు సాగు చేసుకుంటున్న జీడి తోటల ఫలసాయం భూములను అప్పనంగా నొక్కేసే పథకం రచించారు. రెవెన్యూ రికార్డులను టెంపరింగ్ చేసి కొట్ల రూపాయల విలువచేసే ఇండ్ల స్థలాలను నష్టపరిహారంగా కొట్టేశారు.

సర్వే నెంబర్ 86లో డి.ఆర్.నెం.103/88 ప్రకారం షెడ్యూల్డ్ కులంనకు చెందిన అవిటి చినరాములుకు 2ఏకరాలకు పట్టా మంజూరు కాగా అదే డి.ఆర్.నెంబర్ తో ఇతర కులానికి చెందిన గొలగాని నర్సింహులుకు సర్వే నెంబర్ 75లో 5ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు ఫారం 3లో చూపిస్తున్నారు. డి.ఆర్.నెం.104/88 ప్రకారం అవిటి గురువులుకు 2ఎకరాలకు పట్టా మంజూరు కాగా సర్వే నెంబర్ 75లో ఇడదాసరి ముసలయ్యకు 5ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు ఫారం 3లో చూపిస్తున్నారు. డి.ఆర్.నెం.105/88 ప్రకారం అవిటి నరిసమ్మకు 2ఎకరాలకు పట్టా మంజూరు కాగా సర్వే నెంబర్ 75లో గరికిన ఏళ్లయ్యకు 2ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు చూపిస్తున్నారు. డి.ఆర్.నెం.106/88 ప్రకారం అవిటి అప్పన్నకు 2ఏకరాలకు పట్టా మంజూరు కాగా అదే డి.ఆర్.నెంబర్ తో సర్వే నెంబర్ 75లో పి.సి. అప్పారావుకు 5ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు ఫారం 3లో చూపిస్తున్నారు. డి.ఆర్.నెం.107/88 ప్రకారం అవిటి తాతకు 2ఎకరాలకు పట్టా మంజూరు కాగా సర్వే నెంబర్ 89/2లో ఎ.సీతా దేవికి 1.60ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు చూపిస్తున్నారు. డి.ఆర్.నెం.108/88 ప్రకారం బుసరి పోతమ్మకు 2ఎకరాలకు పట్టా మంజూరు కాగా సర్వే నెంబర్ 85లో ఎ.సీతా దేవికి 3ఎకరాలకు పట్టా ఇచ్చినట్లు ఫారం 3లో చూపిస్తున్నారు.

### అసలు పట్టదారులైన 6గురు ఎస్సీల్లో ముగ్గురు అన్యాయం

భూమి పొందిన నాటి నుండి రెవెన్యూ అధికారులు లాండ్ పూలింగ్ లో భూమి స్వాదీనం చేసుకున్నంత వరకు పట్టాలు పొందిన దళితుల వారసులే అనుభవంలో ఉన్నారు. భూములు వారివద్దనుండి స్వాదీనం చేసుకుని లే - అవుట్ వేశారు. భూమి స్వాదీనం చేసుకోక ముందు అందరికీ ఎకరాకు 900చదరపు గజాల స్థలం ఇస్తామని రెవెన్యూ అధికారులు నమ్మబలికినట్లు బాధితులు తెలిపారు. గ్రామంలోని పెత్తందారుల పలుకుబడికి సలామ్ కొట్టిన అధికారులు ఆరుగురి రైతుల్లో ముగ్గురికి ఎకరాకి 900గజాలు చొప్పున రెండెకరాలకు 1800చదరపు గజాలు ఇచ్చి మిగిలిన మరో ముగ్గురికి ఆక్రమణ దారులుగా గుర్తించి 450 చదరపు గజాల స్థలం ఇస్తామంటున్నారు. విచిత్రమేమిటంటే ఆరుగురు రైతులు వద్ద పట్టాలు జీరాక్స్ కాపీలే ఉన్నాయి. పై ఆరుగురు ఎస్సీల డి.ఆర్. నెంబర్లు ఫారం 3లో ఇతరుల పేరున నమోదుకాబడి ఉన్నాయి. 6గురుది ఒకే రకమైన సమస్య అయినప్పుడు ఒకే రకమైన పరిష్కారం చూపకుండా గ్రామంలోని రాజకీయ నాయకులకు అనుకూలంగా ఉన్న ఎస్సీలకు న్యాయం చేసి అనుకూలంగా లేని మరో ముగ్గురు ఎస్సీలకు అన్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు పూనుకున్నారు.

### ఎస్సీల డి.ఆర్. నెంబర్లతో స్థానికేతరులు అగ్రకులస్తులు

సర్వే నెంబర్ 86లో డి.పట్టాలు కలిగిన ఆరుగురు ఎస్సీల డి.ఆర్. నెంబర్ల తో సర్వే నెంబర్ 75, 89లో చూపించబడుతున్న లబ్ధిదారులంతా అగ్రకులానికి చెందినవారు. వీరిలో ఒక వ్యక్తి తప్ప మిగిలినవారు ఎవరూ ఆ గ్రామానికి చెందినవారు కాదని గ్రామస్థులు చెప్పడం విశేషం. ఫారం 3లో చూపించబడుతున్న అగ్రకులస్తుల్లో ఒక వ్యక్తి తప్ప మిగిలిన లబ్ధిదారులు ఎవరూ భూమి సాగు చేసిన దాఖలాలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు. ఎన్నడూ భూమి దున్నని వ్యక్తుల నుండి లాండ్ పూలింగ్ సఓఇమయంలో వారి నుండి స్వాదీనం చేసుకుని యెలా పరిహారం చెల్లించారో అధికారులకే తెలియాలి.

### కొత్తవలస లాండ్ పూలింగ్ లో కోట్ల రూపాయల స్కాం

ఒకే డి.ఆర్. నెంబర్ తో ఇద్దరు లబ్ధిదారులు యెలా ఉంటారని పిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు. ఎస్సీల డి.ఆర్.నెంబర్లతో అగ్రకులాలకు అతుకుబడి చూపిస్తున్న 20ఎకరాల ప్రభుత్వ భూమికి 18,000 చదరపు గజాల స్థలం నష్టపరిహారం చెల్లించారు. లబ్ధిదారులే కానివారికి రెవెన్యూ అధికారులు చెల్లించిన పరిహారం వలన సుమారు 36కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లింది. ఈ ఒక్క విషయంలోనే ఇంత అవినీతి చోటుచేసుకుంటే మొత్తం లే అవుట్ అంతా స్కాన్ చేస్తే మరింత స్కాం బయటపడే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు. అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక చిరుద్యోగి అయితే ఈ లే అవుట్ లో వచ్చిన అవినీతి సొమ్ముతో భీమిలిలో ఇళ్ళు కొనుగోలు చేసినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి.

### రెవెన్యూ రికార్డులు మాయం

కొత్తవలస గ్రామంలో సర్వే నెంబర్ 86,75,85, 89లకు చెందిన డి. ఆర్. ఫైల్,10-1, మాన్యువల్ అండంగల్, లాండ్ పూలింగ్ సమయంలో లబ్దిదారులు అందించిన డి. పట్టా కాపీలను సమాచార హక్కు చట్టం ప్రకారం కొరగా రెండు నెలలు కావస్తున్నా ఇవ్వకుండా భీమునిపట్నం రెవెన్యూ అధికారులు తాత్సారం చేయడంతో అవినీతిపై మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

### అవినీతిపై కలెక్టర్ చర్యలు ఏవి...?

విశాఖపట్నం జిల్లా అంబేద్కర్ భవన్ ప్రతినిధులు పై అంశాలపై విచారించి అవినీతి జరిగినట్లు నిర్ధారణకు వచ్చి చర్యలు కోరుతూ జిల్లా కలెక్టర్ కు ఈ ఏడాది ఏప్రిల్ 21న, జూలై 28న ఫిర్యాదు చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో విచారణ జగకపోవడం విశేషం.

# అదానీ గంగవరం పోర్ట్ ఆగస్టులో రికార్డు స్థాయిలో నౌకల నిర్వహణతో కొత్త బెంచ్‌మార్క్

విశాఖపట్నం: సెప్టెంబర్ 02, : భారతదేశంలో అత్యంత లోతైన, ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం ఓడరేవు నేడు.ఆగస్టులో 66 నౌకలను నిర్వహించడం ద్వారా కొత్త కార్యాచరణ రికార్డును నెలకొల్పింది, ఇది ఒకే నెలలో ఇప్పటివరకు అత్యధికం. ఈ మైలురాయి జనవరి 2024లో 61 నౌకలను నిర్వహించిన ఓడరేవు యొక్క మునుపటి రికార్డును అధిగమించింది, భారతదేశ తూర్పు తీరంలో ఒక ప్రధాన సముద్ర ద్వారంగా దాని స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.ఈ రికార్డు విజయం మెరైన్, లాజిస్టిక్స్ మరియు టెర్మినల్ బృందాలలో క్రమబద్ధీకరించబడిన షెడ్యూలింగ్, బలమైన ప్రణాళిక మరియు సజావుగా సమన్వయం వంటి వ్యూహాత్మక మెరుగుదలలు మరియు కార్యాచరణ సామర్థ్యాల శ్రేణిని ప్రతిబింబిస్తుంది. 24 గంటలూ కార్యకలాపాలు మరియు బలమైన కస్టమర్-ముందు విధానం సజావుగా సజావుగా సజావుగా సజావుగా సజావుగా సాగడానికి మరియు నౌకల వేగవంతమైన టర్నరౌండ్‌కు వీలు కల్పించింది.ఈ మైలురాయి AGPL యొక్క ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు స్కేలబుల్ లాజిస్టిక్స్ పరిష్కారాలపై ఆధారపడే షిప్పింగ్ లైన్లు, కార్గో యజమానులు మరియు వాణిజ్య భాగస్వాముల విశ్వాసాన్ని హైలైట్ చేస్తుంది. కంటైనర్లు, బల్క్ మరియు బ్రేక్ బల్క్ కార్గోను నిర్వహించడానికి రూపొందించబడిన సౌకర్యాలతో, ఈ ప్రాంతంలో వాణిజ్యం మరియు ఆర్థిక వృద్ధికి కీలకమైన సహాయకుడిగా ఓడరేవు తన పాత్రను విస్తరిస్తూనే ఉంది.ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ,



ఈ రికార్డు బద్దలు కొట్టే విజయం మా మొత్తం బృందం అంకితభావం మరియు కృషికి నిదర్శనం, "మేము సముద్ర లాజిస్టిక్స్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి మరియు సమగ్ర, స్థిరమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పోర్ట్ కార్యకలాపాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము.




## ఎమ్మెల్యే కొణతాల ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఎమ్మెల్యే కొనసాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లిలో ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రారంభించారు. మొదటగా జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి పరీక్షలు అలాగే వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రారంభించారు, తదుపరి రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేస్తున్న వారిని అభినందించారు 40 మంది రక్తదానం చేసారు.

ఈ కార్యక్రమంలో 160 మంది కంటి పరీక్షలు చేసుకోగా 26 మందిని శాస్త్ర చికిత్స నిమిత్తం విజయనగరం ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు, అనంతరం కేక్ కట్ చేసి జనసేనాని కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శతశాతం ఉత్తీర్ణత సాధించాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 2, మేజర్‌న్యూస్:** ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో గల అన్ని విద్యాసంస్థలు, వసతిగృహాలు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి విద్యాశాఖపై జిల్లా, మండల విద్యాశాఖఅధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్, వసతిగృహ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు, విద్యార్థులు ఆరోగ్యం, మౌళిక సదుపాయాలు, శక్తి క్లబ్ ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష చేసారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్నారు. విద్యాసంస్థలలో ప్రతి తరగతికి తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేయాలని, అందులో విద్యార్థుల గైర్హాజరు వివరాలు, రోజువారీ అసైన్మెంటు,హోంవర్కు వివరాలను పంపించాలన్నారు. మూడు రోజులకు మించి విద్యార్థి హాజరుకాకపోతే వెంటనే తల్లిదండ్రులను సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇంటర్మీడియెట్ స్థాయిలో డ్రాపవుట్ ఎక్కువగా ఉంటుందని, గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు. బాల్యవివాహాలు కారణమైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, బాల కార్మికులుగా మారినా, వలసలు కారణమైనా అంటువంటి విద్యార్థులను వసతిగృహాలలో జాయినుచేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో శక్తి క్లబ్ లను ఏర్పాటు చేయాలని, క్లబ్ ల ద్వారా బాలల హక్కులు, ఫాక్సో చట్టం, మంచి చెడు స్పర్శల తేడాలు, బాలల హెల్ప్ లైన్ నంబర్లపై బాలికలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు అచ్చుతాపురంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ, వైకాపా నాయకులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, మండల ఎంపీపీ కోన సంజయ్ బుజ్జి, జడ్పిటిసి లాలం రాంబాబు, పూజ జడ్పిటిసి నర్మల్ కుమార్, ఎలమంచి నియోజకవర్గం అధ్యక్షులు బుజ్జి మండల యువజన అధ్యక్షులు గొంగోలి శ్రీను, సర్పంచులు విమల్ నాయుడు పీరా నరసింహారావు పంచదార పైడ్రాజు గొర్ల నూకరాజు ఎంపీటీసీలు శనివాడ జువ్వల నాయుడు రావి శోభన్ బాబు, ఈత బాబురావు నాగిరెడ్డి నాగేశ్వరరావు, మోటూరు హరి తోట వెంకటేష, మాజీ పిఏసిఎస్ చైర్మన్ శెట్టి నాగేశ్వరరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజువేడుకలు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** పాయకరావుపేటలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ కార్యాలయం వద్ద జన సైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికులు రెండు భారీ కేకులను కట్ చేసి అధినేత పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాయకరావుపేట పి. హెచ్.సి లో రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం కన్నబాబు,గెడ్డం చైతన్య,గెడ్డం ఆకాష్, యగదాసు నానాజీ,ఆచంట దొర,పల్లి దుర్గారావు,జగ్గన్న దొర,నారపురెడ్డి పద్మావతి, గీసాల పద్మ,కర్రి బాబురావు,శివలంక నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సేవా రత్న అవార్డు గ్రహీత : సూర్య రిపోర్టర్ ఎల్లాజీ

### నిజాయితీని గుర్తించిన ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ





**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి అవార్డులు బహుకరణ జరిగింది అత్యుత్తమ సేవలు అందించిన పలువురికి సేవారత్న అవార్డులను ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ సేవరత్న అవార్డుల ను సామాజిక సేవలు అందించిన వారిని ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా నర్సీపట్నం ఏపీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు. సూర్య రిపోర్టర్ ఎల్. ఎల్లాజీ సామాజిక సేవలను. నిజాయితీగల రిపోర్టర్ మరియు గ్రామాల్లో పేదలకు దుస్తులు. రగ్గులు మెడికల్. అన్నదానం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు. సామాజిక సేవ ఉత్తమ జర్నలిస్టు గా రాష్ట్రస్థాయి. సేవ రత్న పురస్కార అవార్డును అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో మరింత ముందుండాలని జర్నలిజం విలువలు కాపాడాలని. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై మంచి కథనాలు ప్రచురించి అధికారులను నిలదీసే విధంగా మార్పు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి. జీవీఎంసీ కమిషనర్ నల్లనయ్య ఉత్తరాంధ్ర అధ్యక్షులు బంగారయ్య రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన అధ్యక్షులు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను స్వయంగా కలిసి సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.




## నెల్లిమర్లలో ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదినోత్సవ వేడుకలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** నెల్లిమర్లలో డిప్యూటీ సిఎం కొణెదల పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు జనా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్ జనా సంధ్యారాణి చేతుల మీదుగా మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపుకుంకం చీరలు అందించారు. కార్యక్రమంలో ఎంఎం నాయుడు, అప్పికొండ రవికుమార్, మజ్జి రాంబాబు, పాండ్రింకి సత్యనారాయణ, అవనాపు

## గోవా గవర్నర్‌గా వెళ్లడం నా అదృష్టం

**- గవర్నర్ అశోక్ గజపతి రాజు**




**విజయనగరం, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్ :** అక్షరాస్యత ఎక్కువగా ఉన్న గోవా రాష్ట్రానికి గవర్నర్ గా వెళ్లడం నా అదృష్టం అని పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. విజయనగరం కోటలో నూతనంగా నిర్మించిన మోతీమహలాల్ ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థులకు భవిష్యత్తు లేకుండా చేసిందనీ విమర్శించారు. లక్షా, 60 వేల హెక్టార్లలో అడవిని నరికేసిందన్నారు. ప్రజాప్రతినిధులు చట్టాన్ని గౌరవించాలన్నారు. ప్రాథమిక విద్య, ఆరోగ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం తనను ఎంతో అవమానించిందని బయటకు రాకుండా గేట్లకు తాళాలు వేసిందనీ వాపోయారు. మాన్సాస్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు అడిగినందుకు నా మీద కేసులు పెట్టించిందనీ విమర్శించారు. ఈ సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 02: మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా బొబ్బిలిలో డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలుని బొబ్బిలి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మల్లంపేట జన సైనికులు కోటలో బేబీనాయన తో కేకు కట్ చేసి వేడుకలు చేశారు. అంతేకాకుండా బొబ్బిలి మల్లంపేటలో గల అంగనవాడి పిల్లలకు పుస్తకాలు పెన్సిల్స్ చాక్లెట్స్ అందజేయడం జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న వారు మల్లంపేట సీనియర్ జన సైనికుడు శ్రీను అలియాస్ (ఆఫీసర్), దేవ్, సతీష్, లచ్చ కోటి, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారు సమస్యను అర్థం చేసుకోవాలి

## అర్జీదారుల పట్ల సానుకూల దృక్పధం చూపాలి : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్






**విజయనగరం, సెప్టెంబర్ 02 , మేజర్ న్యూస్ :** అర్జీదారులు తమ సమస్యలు , బాధలు తీరుతాయనే పిజిఆర్ఎస్ కు వస్తారని, వాటిని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించడమే నిజమైన సేవ అని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. అర్జీదారుల పట్ల సానుకూల వ్యవహారం ఉండాలని, దరఖాస్తులలో వాస్తవికత ఉంటె పరిష్కారానికే కృషి చేయాలనీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో పిజిఆర్ఎస్ నోడల్ అధికారులతో ఆర్జీల పరిష్కారం పై కలెక్టర్ సమీక్షించారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి గా ఆర్జీల పష్కారం చేయడం ద్వారా ఒకరి సమస్య తీర్చడమే నిజమైన సేవ గా భావించాలని హితవు పలికారు. అర్జీలకు సమాధానాలు రాసేటప్పుడు స్పీకింగ్ ఆర్డర్ మాదిరీ ఉండాలని, సమాధానం రాసిన తర్వాత అర్జీదారు సంతృప్తి చెందేలా ఉండాలని, ఎట్టి పరిస్థితి లోనూ రీ ఓపెన్ కాకూడదని తెలిపారు. ఆర్జీలను ఎలా పరిష్కరించాలో జిల్లా అధికారులు వారి స్టాఫ్ కు ప్రతి సమావేశం లోనూ అవగహన కలిగించాలని అన్నారు. ఆర్జీల పరిష్కారానికి ప్రతి కార్యాలయం నుండి ఒక బాధ్యత గల ఉద్యోగి ని డిజిగ్నేట్ చేసి వారి పేర్లను కల్లెక్టరేట్ కు పంపాలని సూచించారు. ఆర్జీల కోసం ప్రతి రోజు లాగిన్ లో చూడాలని, అలాగే సాయంత్రం వెళ్ళేటప్పుడు కూడా చూడాలని తెలిపారు. ఏ టైం లో నైనా చూడకుండా ఉన్న అర్జీలు సున్నా కనపడాలని తెలిపారు. అర్జీ అందగానే అర్జీదారుతో ముందు మాట్లాడాలని, తన సమస్య ఏంటో తెలుసుకొని సమాధానం రాయాలని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఆర్జీలపై ఒక బృందం పని చేస్తోందని, నిరంతరం వారు పర్యవేక్షిస్తున్నారని, పిజిఆర్ఎస్ కు అత్యంత ప్రాధాన్యతనివ్వడం జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి సౌమ్య లత, కే.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ మురళీ, జిల్లజ్ అధ్ధికరులు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## బాడంగిలో ప్రకృతి కూరగాయల స్టాళ్లు



**బాడంగి, సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, ఎంపీడీవో ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ సీఎన్ఎఫ్ ప్రకృతి కూరగాయల స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై. సత్యనారాయణ (ఎల్-2) మాట్లాడుతూ "రసాయనాలు లేని తాజా కూరగాయలను తినడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చు. రైతులు సహజ పద్ధతుల్లో పండించిన కూరగాయలను ఏటీఎం విధానంలో విక్రయించడం ద్వారా రైతులను ఉత్తేజపరుస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏపీఎం రత్న కుమార్, కార్యాలయ సిబ్బంది, ఐసీఆర్పీలు టి. రామలక్ష్మి, ఎం. సుభద్ర, మహిళా రైతు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో దంచి కొట్టిన వర్షం



**బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ :** బొబ్బిలి లో మంగళవారం సాయంత్రం రెండు గంటల పాటు జోరుగా వర్షం కురిసింది. ఈ వర్షం కురవడం పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలం లో ఇప్పటికే వరి ఉభాలు పూర్తి అయ్యాయి. వర్షాలు పడక పోవడంతో రైతుల్లో గుబులు రేపుతోంది. వర్షాలు సకాలంలో పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నాను.

## డ్రోన్ టెక్నాలజీతో నానో యూరియా పిచికారి



**యాంత్రికరణ పై అవగాహన కల్పిస్తున్న అధికారులు**

**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ అధికారిణి అనురాధ ఆధ్వర్యంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగిం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ వినియోగంలో భాగంగా క్షేత్రస్థాయిలో రైతు ఈశ్వరరావు పొలంలో నానో డి ఏ పి, యూరియా పిచికారి చేపట్టి వ్యవసాయ ఆధునికరణపై రైతులుకి అవగాహన కల్పించారు. డిఏపి, యూరియాకు అనుబంధంగా నానో డిఏపి, యూరియా ద్రావణం పిచికారి చేయడం వలన నేరుగా నత్రజని ఆకుపై పడడం వలన చేను ఏపుగా పెరగడంతో పాటు, దుబ్బు చేసి అధిక దిగుబడులు పొందేందుకు దోహదపడుతుంది అన్నారు. కూలీల కొరత, అలాగే సాగు ఖర్చు తగ్గించుకునేందుకు ప్రభుత్వం ఆధునీకరణ యంత్రాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ సి. ఏఓ గోవిందమ్మ.విఎ. పవన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## సైనికునిగా దేశ సేవ చేసిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం



**లక్కవరపు కోట సెప్టెంబర్02, మేజర్ న్యూస్ :** మండలం లోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 వరకు విద్యను అభ్యశించి అనంతరం సైనికునిగా పదిహేడున్నర ఏళ్ళుదేశ రక్షణ లో పాల్గొని పదవీ విరమణ చేసిన అనంతరం తన తొలి అడుగు తను విద్య నేర్చుకున్న జడ్పీ హై స్కూల్ లో అడుగు పెట్టాలి అని అనుకున్న పూర్వ విద్యార్థి పత్రాన సూర్య కుమార్‌కి ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వాగతం పలి కారు ఈ సందర్భంగా హెచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సూర్య కుమార్ ని సన్మానించారు ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఇన్నేళ్లు సైనికుని గా సేవ చేయడం ద్వారా సూర్య కుమార్ దేశ మాత ఋణం తీర్చుకున్నారు అని దేశ సేవ చేయడం ఎంతో గొప్ప విషయం గా పేర్కొన్నారు ఈ సందర్భంగా తాను సైనికునిగా ఏ విదంగా సేవ చేసింది తద్వారా తాను పొందిన సంతృప్తి ని అలాగే ఈ ఉద్యోగం ఏ విదంగా పొందవచ్చు అనే విషయం విద్యార్థులకు వివరించారు ఇప్పటి నుంచి తన పుట్టిన ఊరికి తనను ప్రయోజకున్ని చేసిన స్కూల్‌కి తన వంతు సేవ చేస్తాను అని సూర్య కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై 9న వైఎస్సార్సీపీ ఆందోళనలు

నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 9వ తేదీ మంగళవారం జిల్లాలోని పలాస, టెక్కలి రెవెన్యూ డివిజన్లో వైఎస్సార్సీపీ ఆందోళనలు చేపట్టాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ ప్రకటించారు. మబగాం క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన టెక్కలి-పలాస నియోజకవర్గ సమన్వయకర్తలు పేరాడ తిలక్, సీదిరి అప్పలరాజులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ఆందోళనల ఉద్దేశమని తెలిపారు. గతంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఎరువులు, విత్తనాలు సహా అన్నీ సులభంగా లభించేవని, కానీ ఇప్పుడు యూరియా సరఫరాలో తీవ్ర లోపం



కలిగిందని ధర్మాన విమర్శించారు. రైతులకు యూరియాను అందించకుండా టీడీపీ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆందోళనల సందర్భంగా వినతి పత్రాలు స్వీకరించి ఆయా రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలకు అందజేస్తామని తెలిపారు.

## కత్తితో గొంతు కోసుకొని కళాసి ఆత్మహత్యాయత్నం..!



పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 23 వ వార్డు కాపు వీధికి చెందిన కోరాడ గవరయ్య (35) మంగళవారం ఉదయం పదునైన ఆయుధంతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రక్తపు మడుగులో పడి ఉన్న గవరయ్యను గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉన్న రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కళాసిగా పనిచేస్తున్న గవరయ్య గత కొద్ది రోజులుగా మద్యం సేవిస్తు పనికి వెళ్లకుండా భార్య ధనలక్ష్మి తో గొడవ పడేవాడని తెలుస్తోంది. జీడి కార్మికురాలైన భార్య ధనలక్ష్మి దినచర్యలో భాగంగా జీడి పరిశ్రమకు వెళ్లిన మరుక్షణం ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడని, పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన పై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



నందిగాం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి టెక్క లి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ ,వైఎస్ఆర్సీపీ నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చక్రవర్తి,మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫాల్గుణ రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, జద్యాడ జయరాం, చిన్ని జోగారావు యాదవ్, పోలాకి మోహనరావు, తమిరి రాజు, అంబోడి విష్ణు, కనితి నారాయణమూర్తి,బొమ్మాళి గున్నయ్య, పూడి ఆశారాణి, నందిగాం శ్యామసుందరరావు, బొడ్డపాటి తిరుపతిరావు, బొంగి హనుమంతరావు, పల్ల అప్పారావు, దీర్ఘాశి కృష్ణారావు, కురమాన ఉత్తంకుమార్, పొందల లచ్చయ్య, నడుపూరు పాపారావు, బార్నాన బాబూరావు, నందిగాం మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు యువజన విభాగం నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వచ్ఛ శ్రీకాకుళం సాధనకు కట్టుబడి ఉండాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: స్వచ్ఛ శ్రీకాకుళం సాధనతో సహా, స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వచ్ఛతను ప్రజల దైనందిన జీవన విధానంలో భాగం చేయాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే "స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివాస్" కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఒకరోజు కార్యక్రమంతో మాత్రమే కాకుండా, ప్రతిరోజూ ప్రజల సహకారం, భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యం తగదని, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి సానుకూల స్పందన రావాలని, అయితే, కొన్ని గ్రామాల్లో పరిశుభ్రతపై వ్యతిరేకత కనిపిస్తున్నదని, ఇది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల హాజరు, పనుల ప్రణాళిక, మానిటరింగ్ వంటి అంశాలపై అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్య, వైద్యం, ఉపాధి, పారిశుధ్యం, మంచినీరు, మౌలిక సదుపాయాలు, అక్షరాస్యత వంటి అంశాలను సమగ్రంగా పరిగణిస్తూ, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భారతీయ సౌజన్య, డివిల్‌పిఒ రమణ, టెక్కలి డివిల్‌పిఒ గోపీ బాల, మరియు పంచాయతీ సెక్రటరీలు హాజరయ్యారు.

## వార్డు సభ్యులు శ్రీధర్‌ను పరామర్శించిన కృష్ణ చైతన్య..



నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణం మారుతీనగర్ లో నివసిస్తున్న వార్డు సభ్యులు రఘుపాత్రుని శ్రీధర్ (బుజ్జి)కి ఇటీవల శస్త్ర చికిత్స అయిందని తెలుసుకొని మంగళవారం ఉదయం ఇంటికి వెళ్లి పరామర్శించిన నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు, పోలాకి జడ్పీటీసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీపురు కృష్ణమూర్తి నియోజకవర్గం యువజన విభాగం నాయకులు దండి జయప్రకాష్, మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరెల్ల శంకర్రావు, రాష్ట్ర స్టూడెంట్ విభాగం సంయుక్త కార్యదర్శి ముద్దాడ గోవిందరావు, మండల స్టూడెంట్ విభాగం అధ్యక్షులు పాగోటి భరద్వాజ్ , ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు, నాగవంశం దేవిడ్, వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథన్ శర్మ, తోపాటు వైసీపీ నాయకులు తంగుడు జోగారావు పెద్ది రెడ్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో వైయస్సార్ పదిలం

### వైఎస్ఆర్సిపి నియోజవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవిత కాలం గుర్తించుకోదగ్గ మహనీయుడని వైయస్సార్సీపి నియోజవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణములో బ్రిడ్జి డౌన్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ వైయస్సార్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ, 104,108, వంటి ప్రాణ రక్షక పథకాలతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించారు అన్నారు. ఉద్యోగుల వేతనాల పెంపు, వృద్ధులకు పింఛన్లు పెంపు చేసి విలువలతో కూడిన సంక్షేమ పాలను ప్రజలకు అందించిన ఘనత వైఎస్ఆర్ కే సాధ్యమని పేర్కొన్నారు. నేడు ప్రతి గ్రామంలో ఒక ఎన్నారై, ప్రతి పేదవాడి ఇంట్లో సాఫ్ట్వేర్ ఉద్యోగి ఉన్నారంటే అది వైయస్సార్ దూర దృష్టి దార్శనికత వల్లే ఇది సాధ్యపడిందన్నారు. వైయస్సార్ చూపిన బాటలో మాజీ సీఎం జగన్ నడుస్తూ తన తండ్రి ఆశయాలను ఆచరణలో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న వైయస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటిలింగాల గణపతికి నీరాజనాలు

**గాజువాక సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) :** కొత్త నక్క వాని పాలెం లోని కోటిలింగ నిర్మిత గణపతి దర్శనానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. గణపతిని దర్శించుకుని ఆనంద పరవశులయ్యారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు. లంబోదరాయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొల్లి శ్రీనివాసరావు, ట్రస్ట్ అధ్యక్షులు మొల్లి గోవర్ధన్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన కోటిలింగాల గణపతి నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 19వ తేదీ న భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేయనున్నట్లు ప్రకటించారు. భక్తులు తరలి వచ్చి కోటిలింగ నిర్మిత గణపతిని దర్శించుకుని తరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



విశాఖపట్నంకు విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని సాదరంగా స్వాగతించిన సందర్భంలో ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు

# సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీని సత్కరించిన రచయితలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్:** పరభాష వ్యక్తి అయినప్పటికీ తెలుగు భాష పై ప్రేమ, మమకారం, ఆప్యాయతను చూపిస్తున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీని నగరంలోని పలువురు ప్రముఖ రచయితలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, విశ్వ సాహితీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ పరభాష వ్యక్తి అయి ఉండి, ఒక ఉన్నత అధికారి హోదాలో ఉండి తెలుగును అమితంగా ప్రేమించే వ్యక్తి దొరకడం ఎంతో అదృష్టమని ఆయన కొనియాడారు. విశాఖ పోలీస్ కమిషనర్ గా ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విధులలో క్రమశిక్షణ గల ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందుతూ, నేరాల నియంత్రణకు అహర్నిశలు కృషి చేస్తూ, అటు సామాజిక బాధ్యతగా స్పందించి సేవా దృక్పథంతో పలు కార్యక్రమాలు చేపడుతూ విశాఖ నగర ప్రజల ప్రశంసలు పొందారని తెలియజేశారు. కథా రచయిత, షార్ట్ ఫిలిం మేకర్ సనరా వంశీ మాట్లాడుతూ పర భాష వ్యక్తి అయినప్పటికీ కూడా సిపి తెలుగు భాష పై అమిత వాత్సల్యం చూపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి మంచి పోలీసు అధికారి విశాఖపట్నంలో పనిచేయడం ప్రజలు తమ అదృష్టంగా భావిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి షేక్ హుస్సేన్, ప్రముఖ రచయితలు బాబు కోయిలాడ, ఆనంద్ మాసర్ల పాల్గొన్నారు.

## పెదగదిలిలో గణపతి నవరాత్రి మహోత్సవాలు



ఆరిలోవ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్: జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి అంబేద్కర్ కాలనీ కొండ ప్రాంతంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం అనుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని అనుపుకు ప్రతి ఒక్కరూ వచ్చి గణపతి ఆశీస్సులు పొంది విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# 38వ వార్డులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్:** నగరంలోని 38వ వార్డు జనసైనికులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ హాజర య్యారు. ముందుగా తమ జననేతకు అంతా మంచి జరగాలని కోరుతూ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఘోష ఆస్పత్రి జంక్షన్ వద్ద పేదలకు ఫలహారాలు స్వీట్స్ అందజేశారు. అలాగే ఘోష ఆసుపత్రి లోపల గర్భిణీలు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న తమ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాడ వాడ లా జనసైనికులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేములవలసలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**ఆనందపురం సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్** ఆనందపురం మండలం వేములవలసలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని వైఎస్ఆర్సీపీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక సత్యం మాట్లాడుతూ, సంక్షేమం ప్రదాత, అభివృద్ధి విధాత, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోతారుఅని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోరాడ వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, సర్పంచ్ గండ్రేటి శ్రీను, పాండ్రంగి అప్పారావు, కోరాడ అప్పలస్వామి నాయుడు,?లెంక రాంబాబు, చందక అప్పలస్వామి, కోరాడ ముసలి నాయుడు, పలువురు అధ్యక్షులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 29 వార్డ్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 29వ వార్డు జిల్లా పరిషత్ జంక్షన్ లో ఉన్న మహిళా సమాఖ్య భవన్ వికలాంగుల వసతి గృహంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే వికలాంగులకు అవసరమైన నిత్యవసర వస్తువులు అందజేశారు. అలాగే రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ మన్యాల శ్రీనివాస్ స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం యావత్ జనసైనికులు అందరికీ పండగ రోజు అన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ ,సేవ గుణం కు మారుపేరు తమ అధినేత పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. తమ నేత, జనసేన పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపుమేరకు ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో జన సైనికులు పెందిర్తి గిరిబాబు, ఇల్లపు శ్రీను, కనకల రాజు, జెరాక్స్ రమణ, దుక్క ప్రసాద్, నడు పూరి రాజు, దువ్వి లోకేష్, అద్దేపల్లి రాము, వంగా కొండలరావు, అంగటి సురేష్, టైలర్ సతీష్, కొర్రాయి రమణమ్మ, మాడుగుల అరుణ, చెన్న ప్రవీణ్, ఆంథోనీనగర్ శంకర్, పెసల శివ, పీతల గిరీష్, శేఖర్,సాయి తదితరులు పాల్గొన్నారు .

## టి.నగర్ పాలెం,మధురవాడలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం

**తగరపువలస సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 16.వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను గారు పిలుపు మేరకు జీవీఎంసీ 2.వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ,అక్కరమాని మంగరాజు, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి,వార్డు ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ , ఆధ్వర్యంలో వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్ వైస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు ఈ వర్ధంతి కార్యక్రమంలో చెట్ల ఎల్లయ్య రెడ్డి,చిల్ల వెంకటరమణ,పీతల వెంకట అప్పారావు,చిల్ల సూర్య నారాయణ,నమ్మి మాధవ,తేడ్లపు అప్పలరాజు,బోర రామారావు , డి.వెంకట అప్పారావు,చిల్ల సూరిబాబు,గాలి ఈశ్వర రావు, నేదురు శ్రీను,చిల్ల రాంరెడ్డి, సీరపు శ్రీరాములు,కొసన సూరి,దుర్రి రామాయమ్మ, కొయ్య వెంకట లక్ష్మీ, బోర రామారావు,జీరు వెంకట అప్పల రెడ్డి,తదితర నాయకులు ఆర్మీ సైనికులు పాల్గొని నివాళులు అర్పించారు...

# 12 వ వార్డు లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



ఆరిలోవ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్: మహానేత,దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి 12వ వార్డు లో వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద 12వ వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ ప్రెసిడెంట్ ఒమ్మి వెంకట అప్పారావు,మహిళ ప్రెసిడెంట్ సుజాత ,సీనియర్ నాయకులు సత్తి మందారెడ్డి ,ముద్దాడ పాపారావు ,బూత్ కన్వీనర్స్ సూర్యారావు ,జ్యోతి ప్రకాష్ సూర్యారావు ,ఈగల బుజ్జి ,మురళీ,అర్జున్,మొల్లి కిరణ్ , జేమ్స్ నివాళులు అర్పించారు.

# గొట్టిపల్లి గ్రామంలో ఆత్మ పథకం కార్యక్రమం



**ఆనందపురం సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలో ఆత్మ పథకం ద్వారా నానో యూరియా పై రైతులకు శిక్షణా కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి. విజయ ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా ఉపయోగాలు తెలిపి గుళికల రూపంలో యూరియా వేయడ%శీ% వల్ల నేల భూసారం దెబ్బతిన్నడమే కాకుండా, ఆవిరి రూపంలో వృధా అవుతున్నది . అదే నానో యూరియా వాడటం వల్ల పంటకు కావాల్సిన పోషకాలు ఆకుల ద్వారా అందించడం జరుగుతుంది , వృధా అయ్యే మోతాదు కూడా తక్కువ . పడుతుంది.అదే నానో యూరియా ను డ్రోన్,ద్వారా రసాయనక మందులతో కలిపి వేసినట్లయితే 500 రూపాయలు ఖర్చు మరియు 20 నిమిషాల్లో ఒక ఎకరం మొత్తం పిచికారి చేయవచ్చని ద్వారా సమయం కూలీ ఖర్చు కూడా ఆదా అవుతుంది కనుక గత 2 సంవత్సరాలుగా మూడు మండలాల్లో నానో యూరియా ప్రదర్శనా క్షేత్రాలను ఆత్మ మరియు జాతీయ ఆహార భద్రత పథకాలు ద్వారా అవగాహన చేపడుతున్నామనీ తెలిపారు అదే విధంగా మండల వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ మండలంలో బోణి, గొట్టిపల్లి ఆనందపురం గ్రామాలలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి పాల్గొని ఎరువుల యజమాన్యం గురించి మాట్లాడుతూ ఎకరా వరి పొలానికి యూరియా :20 కేజీలు, పోటాష్ : 15 కేజీలు, డి. ఏ. పి : 1 బస్తా (50కేజీలు ) వేసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు డి. భాగ్య రేఖ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోగి కుటుంబానికి సీఎం సహాయనిధి అందజేత



గాజువాక సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) : గాజువాక నియోజవర్గం 85 వ వార్డు అగనంపూడి ప్రాంతానికి చెందిన పొట్లూరి నిర్మల గత కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స తీసుకుంటుంది. ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఈ విషయం తెలుసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి సమాచారం ఇచ్చారు. పల్లా సహకారంతో మంజూరైనటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక నిధి నుంచి మంజూరైన 3 లక్షల 30 వేల రూపాయలు చెక్కును మంగళవారం పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు గాజువాక టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ఆనందపురం సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) :** ఆనందపురం రూరల్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డైరెక్టర్ భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల పాల్గొన్నారు. జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి తమ అధినేతకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన నాయకులు శ్రీనుబాబు, కృష్ణయ్య, మజ్జి శ్రీను, శ్రీకాంత్, మండలపార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, సురేష్ నాని, రాజు, శంకర్ ,బంగారు నాయుడు, వీర మహిళలు యశోద, దేవి, తదితరులు పాల్గొన్నారు.



# మహానేతకు నివాళులు అర్పించిన గ్రామీణ వైద్యులు



ఆరిలోవ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్:మహానేత,దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా 13 వ వార్డు చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న వై.ఎస్.ఆర్ విగ్రహానికి గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్. ఆర్ఎస్ నాయుడు తోటి వైద్యులు తో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ 108, 104 సృష్టికర్త, గ్రామీణ వైద్యులకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. డాక్టర్ ఆర్ఎస్ నాయుడు తో పాటు డాక్టర్. గోవిందరావు , డాక్టర్ గౌరీ శంకర్, డాక్టర్. ఈశ్వరరావు, డాక్టర్ జీవన రావు తదితరులు నివాళులు అర్పించారు.

# ఆగిపోయిన టీ. నగరప్పలేం గోస్తని నది పై బ్రిడ్జి పనులు ప్రారంభించాలి



భీమిలి రూరల్ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : భీమిలి మండలం టీ. నగరప్పలేం గ్రామం గోస్తని నది నీ అనుకుని ఉంది. టీ. నగరప్పలేం గ్రామం చుట్టూ అనేక గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు తగరపువలస రావాలి అంటే సుమారు 10కిలోమీటర్లు దూరం ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. కాబ్బటి 2019 సంవత్సరంలో వైస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు టీ నగరప్పలేం గ్రామ సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమీ ఆధ్వర్యంలో అప్పటి భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్ అర్జీ పెట్టడం జరిగింది. మా గ్రామంలో దివిస్ కంపెనీ వారిచే సిస్ ర్ ఫండ్స్ నిమిత్తం గోస్తాని నది కోరారు. ముత్తం శెట్టి శ్రీనివాస్ దివిస్ కంపెనీ వారితో మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో సంయుక్తం గా మాట్లాడి డి పి ర్ ప్రపోజ్ చేయటం జరిగింది. ఆ ప్రపోజ్ ను అనుమతి ఇస్తూ దివిస్ కంపెనీ వారు 2.98 కోట్లు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వటానికి అంగీకారం తెలిపారు. 18-02-2022 న జిల్లా కలెక్టర్ కూడా దీని పై అనుమతి ఇవ్వటం జరిగింది. అలాగే ఆ నాటి మంత్రి 10-02-2022న శంకుస్థాపన కూడా చేయటం జరిగింది. శంకుస్థాపన చేసిన తరువాత దివిస్ కంపెనీ వారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి 15%అనగా 44.70లక్షలు రూపాయలు ఇవ్వటం జరిగింది. తరువాత డిపార్ట్మెంట్ వారు నాల్గుసార్లు టెండర్లు పిలవటం జరిగింది. ఒక్క కాంట్రాక్టరు ముందుకు పనులు మొదలు పెట్టడం జరిగింది. అప్పట్లో 9 నెలలో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇవ్వటం జరిగింది. అప్పుడు గ్రామస్తులు సంతోషించారు. కాని ఆ కాంట్రాక్టర్ నది లో మట్టి నొమపంగా మళ్లి కొన్ని ఎస్టిమేట్స్ మారాయి అని చెప్పి పని సగం లో నిలిపివేయటం జరిగింది. ఆ యొక్క పని నిలిపివేయటం జరిగింది అని డిపార్ట్మెంట్ వారిని కోరగా ఎస్టిమేట్స్ రివైజ్ అయ్యి 7,78,59,999/రు వచ్చినట్లు తెలియజేయగా అదే విషయాన్నీ కాంట్రాక్టర్ న్ని అడగగా మీరు ఇస్తున్న 2.99కోట్లు మాకు సరిపోదు అని తెలిపి ఆ అమౌంట్ పూర్తిగా మాకు ఇప్పించగల్గితే పని కొనసాగిస్తాము అని తెలియజేయడం జరిగింది. ఆ తరువాత దివిస్ కంపెనీ వారిని అడగగా మేము ఏదయితే అమౌంట్ 2.98కోట్లు ఇచ్చినమో అది ముందు గా కంప్లీట్ చేయమని చెప్పటం జరిగింది. ఆ అమౌంట్ సరిపోదు అని చెప్పగా మేము అంత కన్నా ఎక్కువ అమౌంట్ ఇవ్వాలెమని ఇంకా వేరే ఏమైనా గ్రాంట్ పెట్టండి అని చెప్పటం తో దవపాలు గా అడగగా కలెక్టర్ వారి వద్ద నుండి నది లో డైక్ వాల్ నిర్మించుటకు ప్రపోస్ వచ్చిందని చెప్పటం తో ఏదయితే 15%అమౌంట్ డిపార్ట్మెంట్ కి ఇచ్చియున్నారు. దానిని డైవర్ట్ చేస్తూ బ్రిడ్జి ప్రపోస్ అలాగే ఉండటం జరిగింది.ఇప్పటి అయ్యిన ఈ గోస్తని బ్రిడ్జి పనులు పూర్తి చెయ్యాలి అని టీ. నగరప్పలేం సర్పంచ్ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు సహా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.

## ఊబిలో కూలికిపోయి

# గీత కార్మికుడు దుర్మరణం



భీమిలి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : ఊబిలో కూరుకుపోయి గీత కార్మికుడు దుర్మరణం చెందిన ఘటన భీమిలిలో చోటుచేసుకుంది.భీమిలి మండలం పాత మూలకొద్దు గ్రామానికి చెందిన గొర్లె. చిట్టిబాబు(39) గీత కార్మికుడిగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడకు భార్య ఇద్దరు పిల్లలను ఉన్నారు. సోమవారం కులవృత్తులో భాగంగా తాటి కమ్మలు కొట్టేందుకు సుమారు నాలుగు గంటల సమయంలో బయటకు వెళ్ళారు. అర్ధరాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో భార్య, బంధువులు చుట్టుప్రక్కల ప్రాంతాలను వెతికారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చిప్పాడ చెరువు ప్రక్కన ముళ్ళపొదల్లో ఊబిలో పడి ఉండడాన్ని గుర్తించారు. దగ్గరకు వెళ్లి చూడగా మృతి చెందినట్లు గమనించారు. వెంటనే కుటుంబం సభ్యులు భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న భీమిలి పోలీసులు మృతిదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ.బి.తిరుమలరావు తెలిపారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

**అక్కయ్యపాలెం సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతిక్ ఫిజియన్స్ - విశాఖ జిల్లా శాఖ నందలి హెూమియో వైద్యులు మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నగరం లోని సీతంపేట నందలి వారి పార్టీ ఆఫీసు నందు ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, విశాఖ దక్షిణ శాసనసభ సభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ హెూమియో శిబిరాన్ని ప్రారంభించి, మొదటగా రోగికి హెూమియో మందు పంపిణీ చేసి, సేవలందించే వైద్యు లను అభినందించారు. వీలైతే జనసేన తరుపున మరో మెగా హెూమియో శిబిరాన్ని నిర్వహించాలని వంశీకృష్ణ మరియు పార్టీ లీడర్ బొలిశెట్టి సత్యనారా యణ వైద్యులను కోరారు. తర్వాత శిబిరంలో ఐ.ఐ.హెచ్.పి - విశాఖకు చెందిన హెూమియో వైద్యులు డాక్టర్ జి.రాజేంద్ర ప్రసాద్,డాక్టర్ పి.రాఘవేంద్ర రావు, డాక్టర్ పి బి కె సతీష్ డాక్టర్.కె రమేష్, డాక్టర్ వాకా సునీత, డాక్టర్ యస్. ఆనందరావు లు సుమారు 100 మందికి పైగా రోగులకు పరీక్షలు జరిపి, ఉచితంగా ఒక నెలకు సరిపడా హెూమియో మందులు పంపిణీ చేశారని శిబిరాన్ని నిర్వహించిన కార్యనిర్వాహక కార్యదర్శి వాకా సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత హెూమియో క్యాంపు నిర్వహణ కోసం 9494361836 సంప్రదించవలసిందిగా కోరారు.






## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్యాధికారి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మి పురం మండలం, దుడ్డుఖళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల జర్న హెల్త్ వెల్నెస్ సెంటర్‌ని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్.పద్మావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఎనీమియా యాక్షన్ కమిటీ మీటింగ్ ప్రతినెల మొదటి బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా జరిగేలా చూడాలన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడిలను క్రియేట్ చేయాలని అన్నారు. అనంతరం ఆమె పాఠశాలకు వెళ్లి పిల్లలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రతివారం స్కూల్ విజిట్ చేయాలని తెలిపారు.

## రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేలా చర్యలు చేపట్టాలి

### ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్)లో భా గంగా వివిధ శాఖలతో ప్రకృతి వ్యవ సాయ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్ష తన మంగళవారం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసా యం జిల్లా స్థాయి సమన్వయ సమా వేశం వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవనశాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి (డి ఆర్ డి ఏ), డుమా, ఆరోగ్యం పోషణ వివిధ శాఖల అధి కారులతో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశము జరిగింది.జిల్లా స్థాయి, డివిజన్, మండలం స్థాయిలో సమావేశాలు నిర్వహించారు.ఈమేరకు ఉత్తమ రైతులు వారి అనుభవాలు అన్ని శాఖలు అధికారులతో సమావేశంలో పండించిన పంటలు సాగు వివరాలు, ప్రకృతి వ్యవసాయం చేయటం వలన లాభాలు, నిరంతరం ఆదాయం గురించి చర్చించారు.రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది చర్యలు చేపట్టాల్సి ఉందని జిల్లా కలెక్టర్ తెలియజేశా రు.మానవ మనుగడ సాగాలంటే ప్రకృతి వ్యవసాయం జీవనాదార మని పేర్కొన్నారు.అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పలు రకాల మోడల్స్ వేసిన ఉత్తమ రైతులు వై.శ్రీరాములు, శెట్టి భుజంగరావు, రోజారమణిలకు ఘనంగా సన్మా నించారు.ఈకార్యక్రమంలో పార్వతి పురం మన్యం జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ప్రకృతి వ్యవసాయం రీజనల్ టెక్నికల్ లీడ్ కె ప్రకాష్, ఆర్టిఓ జి హేమసుందర్, ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు మూడడ్ల శ్రావణ్ కుమార్ నాయు డు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గొల్లు అన్నపూర్ణ తదితరులు పాల్గొ న్నారు.

## తుమరాడలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**బలిజపేట సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలం తుమరాడ గ్రామంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తుమ్మరాడ గ్రామం జనసేన పార్టీ అధ్యక్షుడు పి జయరాం ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి వృద్ధులకు రోగులకు వికలాంగులకు పండ్ల పంపిణీ పార్వతిపురం జనసేన పి ఓ సి అధాడ మోహన్ రావు పంపిణీ జరిగింది కేక్ కటింగ్ చేస్తూ పవన్ కళ్యాణ్ జై హో అంటూ నినాదాలతో హోరెత్తించారు అదేవిధంగా గ్రామంలో వివిధ సమస్యలను తెలుసుకుని స్వయంగా మేమే సమస్యను పూర్తి చేస్తామని మోహన్ రావు తెలిపారు ఈ కార్యక్రమానికి పార్వతిపురం నియోజకవర్గం జనసేన జై కృష్ణ, మర్రపు సురేష్, నొడగాన తాతబాబు, వాసిరెడ్డి సాయి మోహన్ ,అల్లు త్రినాథ, బాస్కరావు, కె.గోపాల్, వై.అప్పలనాయుడు, పలగార గ్రామం వొమ్మి గణపతి, సంతోష్ ,మండలం జనసేన నాయకులు బలిజిపేట మండల జనసేన నాయకులు తుమరాడ గ్రామంలో జనసేన నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యం

### – నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ మన ఆంధ్ర అభివృద్ధి జరిగిందంటే దానికి ముఖ్య కారకులు 30 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించిన, ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంగళవారం స్థానిక వైకేయం కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు గత వైసిపి పాలనలో ఉన్న కొద్దిపాటి పెన్షన్ల డబ్బులను 4000, 6000, 15000 పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ప్రపంచ ఆర్థిక సమ్మిట్ కార్యక్రమానికి మొట్టమొదటగా భారతదేశం నుంచి మన రాష్ట్రం నుంచి దావోస్ కి వెళ్లి పలు అంశాలపై ప్రస్తావించిన వ్యక్తి ఎవరైతే ఉన్నారో అదే మన చంద్రబాబునాయుడు గారు అన్నారు. ఒక తెలుగువానిగా ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధి అమోఘమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఇప్పుడు ఇంతటి ఘనమైన అభివృద్ధిలో ఉందంటే కీలక వ్యక్తి ఎవరైతే ఉన్నారో అదే మన నారా చంద్రబాబునాయుడు గారు అని అన్నారు. అలాగే హైదరాబాదులోని హైటెక్ సిటీ దేశంలో పేరుగాంచి అభివృద్ధి జరిగిందంటే దానికి ప్రధానమైన కారణం మన నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు వారు అభివృద్ధి చెందుతున్నారంటే దానికి కూడా ప్రధాన కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కారణమని అన్నారు. తండ్రి బాటలోనే తనయుడు నారా లోకేష్ నడుచుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి ఎనిమిది లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ఒక్క మన చంద్రబాబుకి దక్కింది అన్నారు. 76 ఏళ్ళ వయసులో కూడా ఆయన యువకుడిలా పనిచేస్తున్నారని, ఈ వయసులో కూడా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ప్రతీ కార్యకర్త ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని పార్టీ కోసం, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకొచ్చి ఒక లెజెండ్ లీడర్గా ప్రజల గుండెల్లో స్థిర స్థాయిలో నిలిచిపోయారన్నారు. 30 సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన మరో 30 సంవత్సరాలు మరింత అభివృద్ధి పథంలో ఈ రాష్ట్రాన్ని నడిపించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## సరుకులు సరఫరాలో నాణ్యత పాటించాలి : పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాద్



**సీతంపేట సెప్టెంబర్ 2మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, మినీ గురుకులాలకు సంబంధించి నిత్యవసర సరుకులు మరియు విద్యార్థుల కాస్మెటిక్స్ కు సంబంధించిన సరుకులపై జీసీసీ ద్వారా టెండర్లను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సరుకుల సరఫరాలో నాణ్యత లోపించకూడదని అన్నారు. అదే విధంగా నిర్దేశిత సమయానికి సరుకులు సరఫరా చేయాలని ఆదేశించారు. మొత్తం 42 రకాల వస్తువులకు టెండర్లను నిర్వహించారు. ఈ టెండర్ల కార్యక్రమానికి 11 మంది టెండర్ దారులు హాజరయ్యారు. ఈ కార్ర్యమంలో ఏపివో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, జీసీసీ డీయం సంధ్యారాణి, మేనేజర్లు నర్సింహులు, క్రిష్ణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ధ్యేయంగా వైద్య సేవలు : డాక్టర్ జగన్ మోహన్



**జియ్యమ్మవలస, సెప్టెంబర్2 మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేసి వైద్య సేవలందించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి సూచించారు. జియ్యమ్మ వలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఆశడే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని సమీక్ష జరిపారు.గ్రామాల్లో మరియు ఆరోగ్యా కేంద్రాల్లో వైద్య సేవలు అందజేస్తున్న తీరు, వైద్యారోగ్యశాఖ నిర్దేశిత ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పై క్షేత్రస్థాయి సిబ్బందిని ఆ యా సచివాలయాల వారీగా సమీక్షించారు.

త్వరలో జరగనున్న ఎన్సీడి4.0 సర్వే లో కేన్సర్ స్క్రీనింగ్‌పై ఎక్కువ దృష్టి సారించాలని ముందుగానే ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రాస్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడీ, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్‌లో వ్యాధులు పుట్టుక,ఎదుగుదల లోపాలు గుర్తించి చికత్స కొరకు డిఈఐసి కేంద్రానికి పంపించాలని, ఇందుకు ఆర్బీఎస్ వాహనాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. గర్భిణీలు,శిశువులలో హైరిస్క్ సమస్యలను సకాలంలో గుర్తించాలన్నారు. సీజనల్ వ్యాధులను గుర్తించి క్షేత్ర స్థాయి లోనే ప్రాథమిక నిర్ధారణ జరపాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సమస్యలను సకాలంలో తెలియజేయడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహారించాలన్నారు.అనంతరం బి.జెపురంలో సంచార చికిత్స వైద్య శిబిరాన్ని తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.పి.జగదీష్, డా.పి.సాయిప్రసన్న, డెమో సన్యాసిరావు, ఆరోగ్య పర్యవేక్షకులు హైమావతి, లక్ష్మీకాంతం,విజయ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వీసులో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



**నెల్లిమర్ల, సెప్టెంబర్02, మేజర్ న్యూస్ :** సర్వీసులో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని కొండగుంపాం, గరికిపేట సర్పంచులు పతివాడ అప్పన్న, గుంటమాని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలో కొండగుంపాం సచివాలయం నుంచి బదిలీ అయిన ఉద్యోగులను కార్యదర్శి లెంక తౌడు అధ్యక్షతన మంగళవారం ఘనంగా సత్కరించారు. సచివాలయ ఆరోగ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుప్రజ, మహిళ పోలీసు దివ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ రూపని దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు, పదవీవిరమణ సర్వసాధారణమని, వారు ప్రజలకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని అన్నారు. బదిలీపై వెళ్లిన చోట కూడా ప్రజలకు మంచి సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. బదిలీపై వెళ్లిన ఉద్యోగులు మాట్లాడుతూ మా మొదట ఉద్యోగం ఈ సచివాలయమేనని బదిలీపై వేరేచోటుకి వెళ్లినా ఇక్కడ నాయకులు, ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందని చెప్పారు. ఇక్కడ ప్రజల ఆదరాభిమానాలు మరువలేమన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచి మీసాల ఆదినారాయణ, గరికిపేట మాజీ సర్పంచి, ఎంపీటీసీ సభ్యులు గుంటమాని రాజిబాబు, మహంతి పైడినాయుడు, వార్డు సభ్యులు రెడ్డి సన్యాసినాయుడు, మొయిద రాంబాబు, పతివాడగోపి, నడిపేన సావిత్రి, గొర్లి రమానాయుడు, గరుగుబిల్లి లక్ష్మణరావు, కూటమి నాయకులు మొయిద లక్ష్మణరావు, రెడ్డి సత్యం, పతివాడ శంకరరావు, పతివాడ పోతునాయుడు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, మేట్లు పాల్గొన్నారు.

# అభిమానుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చీపురుపల్లి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో జనసేన, టీడీపీ, పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద కేకు కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొని పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వి శ్రీనివాసరావు, పెద్ది వెంకటేష్, బి.రామకృష్ణ, కృష్ణవేణి, పలువురు యువకులు పాల్గొని ఉచితంగా రక్త దానం చేశారు. అదేవిధంగా మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత నేత్రదానం, అవయవ దానాలకు అంగీకరిస్తూ పత్రాలపై సంతకాలు చేసి సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామనాయుడు, కనక మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, కోట్ల కృష్ణ, వీర మహిళలు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.యస్.ఆర్.వర్ధంతి

**వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, సెప్టెంబర్ 02 :** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళ వారం ఉదయం బొబ్బిలి పట్టణంలో గల అమ్మిగారి కోనేరు వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతీ పేదవాళ్ల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఆయన ఖ్యాతిని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న అతి కొంత కాలంలోనే పరిపాలనకే వన్నె తెచ్చిన మహానాయకుడు వైయస్సార్ అని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర ప్రారంభించి కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి 2004వ సంవత్సరంలో ఇటు ఉమ్మడి రాష్ట్రం లో అటు కేంద్రంలో అధికారంలోకి తెచ్చిన దమ్మున్న నాయకుడు అని అన్నారు.

రైతుల కోసం వ్యవసాయానికి ఉచిత విద్యుత్,పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ ఇలాంటి గొప్ప పథకాలను అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారని అలాంటి గొప్ప నాయకుడ్ని ప్రతిఏటా మనం స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు, పట్టణ, రూరల్ వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, దామోదర్, కౌన్సిలర్ లు పాలవలస ఉమా, రాములు, సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మహానేతకు మహోన్నత నివాళులు

**– భోగాపురం వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ**



**భోగాపురం, సెప్టెంబర్ 2: మేజర్ న్యూస్ :** మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం భోగాపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పుష్పమాలలు వేస్తూ జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భోగాపురం వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, పార్టీలకు అతీతంగా ఆయన చేసిన సేవలు అందజేసిన సంక్షేమ పథకాలు నేడు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి పడాల బానుప్రకాష్, మాజీ జడ్పీటీసీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బైరెడ్డి యర్రప్పలనారాయణ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సుందర హరీష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి గురునాథ్, దాట్ల శ్రీనివాసురాజు, ముఖ్య నేతలు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మహిళతో కలిసి కేక్‌ని కట్ చేసిన జనసేన నాయకుడు**



**పూసపాటిరేగ, సెప్టెంబరు 02, మేజర్ న్యూస్ :** మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రఘు యువసేన కు చెందిన యువతతో పాటు అభిమానులు ఈ కార్యక్రమాన్ని భారీగా ఏర్పాటు చేయగా నారీమణుల సమక్షంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సింబల్ తో ఉన్న భారీ కేకును సర్పంచు కోట్ల రఘు తో కలిసి మహిళలు కట్ చేశారు. ఉపముఖ్యమంత్రి, జనసేన నేత అయిన పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి అందిస్తున్న సేవలను రఘు కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉండడం వలన పంచాయితీలు మరింత బలోపేతం కావడమే కాకుండా ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ.2కోట్ల విలువైన రోడ్లను వేసి పంచాయతీని అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు యువసేన యువకులతో పాటు భారీ ఎత్తున మహిళలు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారధి వైఎస్సార్

**– మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు**



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల సారధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కొనియాడారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలోని మొయిద, రామతీర్థం జంక్షన్లలో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహాలకు బడ్డుకొండతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు సారిక వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాజశేఖరరెడ్డికి దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్మెంట్ తదితర పథకాలు అమలు చేశారని అన్నారు. వైఎస్ ని నేటి నేతలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్ కుమార్, బూర సుజాత, నాయకులు రెడ్డి సత్యనారాయణ, మద్దిల వాసు, లెంక గోవింద్, కర్రోతు వెంకటరమణ, చిక్కాల రవి తదితరులు పాల్గొన్నారు.

# జన నేత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు




**బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ :** కీర్తిశేషులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండె లో చిరస్మరణీయుడు అని వీరాభిమాని రియాజ్ ఖాన్ తెలిపారు.ఈ మేరకు వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బొబ్బిలి పట్టణంలో వైయస్సార్ వీర అభిమాని రియాజ్ ఖాన్, వైయస్సార్ కి ఎంతో ఇష్టమైన, వాహనాలు, వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం ఆలోచించి పేదలకు అన్ని విధాలుగా క్షణాల్లో వైద్యం అందేలా ఆలోచించి 108 104 అంబులెన్స్ , మరియు ఆరోగ్యశ్రీ పథకాలని ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలచిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారి వర్ధంతి సందర్భంగా ఈరోజు వాహన డ్రైవర్లకు ,మరియు, పైలెట్లకు బియ్యం ప్యాకెట్లను అందించారు.

## ఆరడుగుల వంగ మొక్క.. వారానికి వంద వంకాయలు..



**తెర్లాం, సెప్టెంబరు 1 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాములవలస గ్రామంలో ఓ రైతు ఇంటి పె రటి తోటలో ఆరడుగుల వంగ మొక్క అందర్నీ అబ్బురు పరిచింది. గ్రామానికి చెందిన అమరపు ఫకీరు నాయుడు అనే రైతు పేరటిలో ఆరడుగుల వంగ మొక్క పెరిగింది. చిన్న మొక్క నాటిన తరువాత దానికి కావలసిన మట్టి గత్తం ఎరువులు వేసి చదును చేయడంతో ఇలా ఆరు అడుగుల వరకు పెరిగి ఫల సాయం ఇస్తుందని ఆ రైతు ఒక ప్రకటనలో తెలిపాడు. వేసినప్పుడు చిన్న మొక్కగానే ఉందని అది ఇలా పెరుగుతుందని ఊహించలేదని సుమారు రెండు నెలల నుంచి తనకు ఎంతో ఉపాధినిస్తుందని అతను తెలిపాడు అదేవిధంగా చీమ మిర్చి చెట్టు కూడా సుమారు ఐదు అడుగుల పొడుగు ఉందని అది కూడా తనకు ఎంతో ఉపాధి చూపుతోందని అన్నాడు. దాని నీ పెరటిలో వేసిన మొక్కలు సారవంతమైన ఎ రువులన్నీ వేసి పెరుగుదల వచ్చి ఉంటుందని తన భావిస్తున్నాను అని అన్నాడు. మరి ఈ వంగ మొక్క అతనికి ఇంటి ఖర్చులతో పాటు ఎంతో ఉపాధి చూపించడం సంతోషంగా ఉందని అతని వివరించాడు.

## బాడంగిలో స్పౌజ్ పింఛన్లు పంపిణీ



**బాడంగి, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన స్పౌజ్ పెన్షన్లను మంగళవారం ఉదయం బాడంగి లో అర్హులైన వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కండి రమేష్ , ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుణుపూరి అప్పల నర్సమ్మ, మాజీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మి అరుణ కుమారి, గుంట సావిత్రిమ్మలకు పింఛన్లు వారు అందించారు వారితో పాటు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు చేరవేయడం ద్వారా కూటమి ప్రభుత్వం అర్హులందరికీ అందించే సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## పూసపాటిరేగలో మెగా రక్తదాన శిబిరం

### హాజరైన జనసేన నాయకులు



**పూసపాటిరేగ, సెప్టెం బర్ 2, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూస పాటిరేగలో జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా జనసేన నాయకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, సేనాని సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రక్త దానాన్ని చేశారు. రక్తదానంలో పాల్గొన్న రక్తదాతలకు పండ్లను అందజేయడమే కాకుండా ప్రోత్సాహకాలను జనసేన నాయకులు కోట్ల రఘు, జలపారి శివ, పతివాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**మెంటాడ, సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలంలోని పిట్టాడ గ్రామపంచాయతీలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు రాయిపల్లి రామారావు ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు మండల కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మాట్లాడుతూ వైయస్సార్ సంక్షేమ పథకాలను నిర్విరామంగా అందజేసి ఘనత వైయస్సార్ కి దక్కుతుందని ఆయన అన్నారు వైయస్సార్ హయంలో రాష్ట్రంలో సువర్ణ పాలన అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారక ఈశ్వర్ రావు జడ్పిటిసి ప్రతినిధి రత్నాకర్ సాలూరు యువజన నాయకుడు పొట్టింగి అచ్యుతురావు సర్పంచ్ పైడుపునాయుడు వైయస్సార్ నాయకులు రెడ్డి రాజు అప్పల నాయుడు, సిరిశెట్టి నారాయణ రావు జేఏసీ కన్వీనర్ కనిమెరక త్రినాథ్ వైయస్సార్ వీర అభిమానులను పాల్గొన్నారు.

## రైతులకు ఊరటనిచ్చిన వర్షం



**బాడంగి, సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలో సుమారు 80 శాతం పైగా పంట భూములు వర్షాధారంగా సాగు అవుతు న్నాయి. గతంలో తుఫానులు వచ్చినప్పటికీ అంతంత మాత్రంగానే చినుకులు పడ్డా యని చెరువుల్లో నీరు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. చిన్న చిన్న వర్షాలపై ఆధారపడి రైతులు దమ్ములు పట్టి నాట్లు వేసారు. అయితే, మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం రైతులకు కొంత ఊరటనిచ్చింది. "ఇలాంటివి మరికొన్ని వర్షాలు కురిసితేనే చెరువులు నిండుతాయి. అప్పుడు వరి, చెరుకు వంటి పంటలు పండుతాయని గ్యారంటీ ఉంటుంది" అని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పవనన్నా.. నీ బాటలో పయనమన్నా

### సామాజిక, సేవా కార్యక్రమాలతో అధినేత జన్మదిన వేడుకలు



**భోగాపురం సెప్టెంబర్ 2: మేజర్ న్యూస్ :** పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజా క్షేమం కోసం ఆలోచించే పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని భోగాపురం జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ ఆకాంక్షించారు. మంగళవారం భోగాపురం మండలంలో ప్రతి పల్లె పల్లెన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరాన్నంటాయి. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు గుడివాడలో మెగా రక్తదాన శిబిరం, గర్భిణులకు శ్రీమంతాలు, సుందర పేట ఆసుపత్రిలో పేదలకు, వృద్ధులకు, రోగులకు రొట్లు పంపిణీ, ముక్కాం గ్రామంలో పేదలకు వస్త్రాల పంపిణీ, రాజాపు లోవ గ్రామంలో క్రియాశీలక సభ్యులైన ఇద్దరు వ్యక్తులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15వేలు అందజేశారు. ఇలా తదితర వాటిని చేస్తూ అధినేత పుట్టినరోజు వేడుకలు వాడవాడలా సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సి. హెచ్.సీ సభ్యులు బొల్లు త్రినాథ్, రాధాకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పడాల శ్రీనివాసరావు, వరుపుల గిరి, లంక సత్యనారాయణ, చెల్లుబోయిన రాము, సంతోష్, గోపాల్, అడగర్ల వెంకటరావు, బొడ్డ వెంకటేష్,గుండు దిలీపు, లక్ష్మణ, శంకర్ భోగాపురం మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఏడిగా గోవిందరాజులు



**విజయనగరం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు(ఏడీ)గా పి. గోవింద రాజులు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా డీపీఆర్వోగా పని చేస్తున్నారు. గోవిందరాజులు ఇంతకుముందు జిల్లాలో ఏపీఆర్వోగా, డివిజనల్ పీఆర్వోగా, ఇంచార్జి డిపిఆర్వోగా కూడా పని చేశారు. తాజాగా పదోన్నతిపై ఇక్కడ ఏడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన తొందరలో బాధ్యతలను స్వీకరించనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మారాలి



**పూసపాటిరేగ, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని వైకాపా నాయకుడు బావిశెట్టి నారాయణరావు అన్నారు. మండలంలోని కొప్పెర్ల పంచాయితీ శివారు గ్రామమైన మత్సవానిపాలెం గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఐడి కార్డులతో పాటు బెల్టులను భావిశెట్టి నారాయణరావు వితరణగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యార్థులకు కావలసిన ఐడి కార్డులు, బెల్టులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవడం తీసుకొని నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాల పరంగా ఇటువంటి లోటుపాట్లు ఉన్న ఆర్థిక సహకారం అందించేందుకు సహకరిస్తామని ఈ సందర్భంగా నారాయణరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు రమేష్, పైల బంగారి, పైలా శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రెడ్డికంచేరులో ప్రియతమ నేతకు నివాళులు



**భోగాపురం, సెప్టెంబర్ 2: మేజర్ న్యూస్ :** పేద ప్రజల పక్షపాతిగా, ఎన్నో సంక్షేమ పథకాలకు సృష్టికర్తగా వెలుగొందిన దివంగత నేత రాజశేఖర్రెడ్డి 16వ వర్ధంతి వేడుక ఘనంగా జరిగింది. భోగాపురం మండలంలోని రెడ్డి కంచేరులో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి దల్లి బంగారిరెడ్డి మాట్లాడుతూ విద్య వైద్యం పేదరిక నిర్మూలన వంటి సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డిదే నన్నారు. ఈ కార్యక్రమంలో దల్లిపేట సర్పంచ్ ప్రతినిధి దల్లి శ్రీనివాసరావు, శీరపు వంశీరెడ్డి, బొల్లింకల చిన్నయ్య రెడ్డి, సీరపు దుర్గ రెడ్డి, బైరెడ్డి తోటయ్య, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కొవ్వాడలో ఘనంగా సీమంతాలు



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 2, మేనేజర్ న్యూస్ :** మండలంలోని కొవ్వాడలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా స్థానిక సర్పంచు, జనసేన నాయకుడు కోట్ల రఘు ఆధ్వర్యంలో సీమంతల కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయంలో సీమంతల కార్యక్రమాన్ని రఘు ఘనంగా నిర్వహించగా కొరకు యువసేన సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలతో అవసరమైన పోషక విలువలతో కూడిన వస్తువులను ఈ సందర్భంగా రఘు అందజేసి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నట్లు అదే విధంగా గ్రామంలో అందరూ ఆరోగ్యకరంగా ఉండేందుకు ఇంటింటి కొళాయిలతో పాటు శుద్ధ జలాలను అందజేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా రఘు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలతో పాటు, ఆశా కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా ఆరుద్ర శత జయంతి వేడుకలు



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** కవి, కథకుడు, డిటెక్టివ్ నవలా రచయిత , గేయకర్త, వ్యాసకర్త, గడీనుడీకారుడు, మెజీషియన్, విమర్శకుడు, పరిశోధకుడు, అనువాదకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి ఆరుద్ర శతజయంతిని గురజాడ స్వగృహంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఆరుద్ర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్ ,డాక్టర్ జక్కు రామకృష్ణ లు మాట్లాడుతూ వైవిధ్యాలు, ప్రాకృతిక సౌందర్యాలు, ఉద్యమ వైతాళిక ప్రబోధాలు, సమసమాజ స్వాప్నిక సృజనలు, జనోపయోగ రచనా ప్రయోగాల సమాహారం ఆరుద్ర కవిత్వమని అన్నారు . గాయాలూ గేయాలు, సాహిత్యోపనిషత్, కూనలమ్మ పదాలు,సినీ వాలి, పైలా పచ్చీసు, తదితర రచనలు చేశారని, ఆరుద్ర అరబ్బీ మురబ్బాలు ఆయన మరణానంతరం వెలువడ్డాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సమితి సలహాదారు ముళ్ళపూడి సుభద్ర దేవి ,జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జీవి శ్రీనివాస్ ,కోశాధికారి సూర్యలక్ష్మి , దాసరి పద్మ , మహాకవి గురజాడ కుటుంబీకులు వెంకటేశ్వర ప్రసాద్ ,ఇందిర దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వారోత్సవాలు



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ వారోత్సవాలలో భాగంగా కొత్త పేట కుమ్మరి వీధి లోగల శ్రీ స్వామి వివేకానంద ప్రాథమికోన్నత పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు జవహర్ నవోదయ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ మెటీరియల్ తెలుగు, ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. వాసవి క్లబ్ వారోత్సవాలు సందర్బంగా మంగళవారం అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా గురువులను సన్మానించుట, వృద్ధులను సముచితరీతిన గౌరవించుట, పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణి చేయుట, సమాజానికి నిరంతరం సేవలు అందిస్తున్న జర్నలిస్టలకు, పేపర్ బాయ్స్ కు సత్కారాలు చేయుట జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేసినట్లు, పూజారులు కూర్చునేందుకు స్టూళ్లు అందజేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు బుక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. వి.బుచ్చిరాజు, వాసవి క్లబ్ జిల్లా కాబినెట్ సెక్రటరీ ఆలవెల్లి శేఖర్,ప్రాజెక్ట్ చైర్మన్ అడ్డా నరసింగరావు, మాచర్ల చంద్రశేఖర్ గుప్త, రీజియన్ సెక్రటరీలు కట్టమూరి రత్నారావు, సముద్రాల నాగరాజు, క్లబ్ కార్యదర్శి కంచర్ల నానాజీ, కోశాధికారి వజ్రపు కృష్ణారావు, చిట్టూరి మురళీ కృష్ణ, కందుల సంతోష్, ఏ.వి.ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి కి చిన్న శ్రీను, సిరమ్మ ఘన నివాళి



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత..మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మరియు తన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర(సిరమ్మ) భీమిలి నియోజకవర్గంలో టి.నగర్ పాలెం, మధురవాడ వద్ద ఉన్న వైస్సార్ విగ్రహాలకి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్ర శేఖర్ మాస్టారు నిబద్ధతకు నిలువుటద్దం!

## విద్యార్థుల్లో ఆయనది చెరగని ముద్ర
## సత్కార కార్యక్రమంలో వక్తల అభినందనలు



**మెరకముడిదాం సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన స్కూల్ అసిస్టెంట్ పదవీ విరమణ పొందిన కొప్పుల. చంద్రశేఖర్ మాస్టారు వర్తమాన ఉపాధ్యాయ లోకానికి ఆదర్శప్రాయులని మెరకముడిదాం మండల విద్యాశాఖాధికారి టి. ధర్మశ్రీను పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ ధర్మ శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఉత్కృష్టమైన అనగా విలువలతో కూడిన" ఉపాధ్యాయ వృత్తికి అంకితమైన చంద్రశేఖర్ మాస్టారు భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. పైపైకి ఉపాధ్యాయ వృత్తి సులభంగా కనపడిన దాన్ని సక్రమంగా నిర్వహించాలంటే ఎంతో శ్రమ పడాలని అన్నారు.ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉంటేనే వృత్తికి న్యాయం చేయగలరని ఉద్ఘాటించారు. స్కూల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ నిబద్ధత, అంకితభావంతో పనిచేసి అందరి మనసుల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. మండలంలోని చినబంటుపల్లి యూపీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ గత నెల 31న ఉద్యోగ విరమణ చేసిన ఎంటీఎస్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ను, ఆయన సహధర్మచారిణి రాధమ్మ ను చినబంటుపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎంటీఎస్ టీచర్లు ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ధర్మశ్రీ తన ప్రసంగంలో విధి నిర్వహణలో చంద్రశేఖర్ మాస్టారి నిబద్ధత అద్వితీయమని కొనియాడారు. అంకితభావానికి చంద్రశేఖర్ మాస్టారు చిరునామాగా అభివర్ణించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి, గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ మాట్లాడుతూ, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులతో మమేకమై వృత్తిధర్మానికి కొత్త నిర్వచనంగా చంద్రశేఖర్ మాస్టారు నిలిచారని కొనియాడారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం ఉన్న చంద్రశేఖర్ విద్యార్థులకు సులభతరమైన ఆంగ్ల భాషను అందించారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు మాట్లాడుతూ సమయపాలన, వృత్తి పట్ల అంకితభావం, విద్యార్థులతో మమేకం, సహచర ఉపాధ్యాయులకు తోడ్పాటు అందించడంలో చంద్రశేఖర్ మార్గదర్శకునిగా నిలిచారని, అన్నారు. సహచర ఉపాధ్యాయిని శ్రీదేవి మాట్లాడుతూ, తాను సెలవు పెట్టిన రోజుల్లో విద్యార్థుల సిలబస్ కు ఎటువంటి ఆటంకం లేకుండా తోడ్పాటు అందించారని, పదవీ విరమణ పొందిన చివరి రోజు కూడా పనిలో నిమగ్నమై, కార్యాలయ పనికి తోడ్పాటు అందించారని చెబుతూ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఉపాధ్యాయ బృందం చంద్రశేఖర్ మాస్టారు తో పాటు ఆయన ధర్మపత్ని రాధమ్మ ను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. తనకు జరిగిన సత్కారానికి చంద్రశేఖర్ మాస్టారు సహచర ఉపాధ్యాయులు కు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# పవన్ కల్యాణ్ పేదల పక్షపాతి

## – పీఏసీ సభ్యురాలు పడాల అరుణ

**మెంటాడ, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేదల పక్షపాతి అని జనసేన రాజకీయ వ్యవహారాల రాష్ట్ర కమిటీ సభ్యురాలు,మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. మంగళవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జయతి గ్రామంలో మండల జనసేన సీనియర్ నాయకులు మిత్తిరెడ్డి దేవుడు బాబు,చింత కాశీనాయుడు,మండల సురేష్, ఆర్లి రామకృష్ణ ఆద్వర్యంలో జనసేన పార్టీ అభిమానులు, జనసేన కార్యకర్తలు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రాష్ట్రాభివృద్ధికోసం ఆయన పరితపిస్తుంటారని పేర్కొన్నారు. అభిమానులు ఆయన బాటలో నడచి ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరం అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కూనిబిల్లి త్రినాథ్, కూనిరెడ్డి గోవింద్,వినయ్,కె చంటి, టిరామకృష్ణ,చింతపైడితల్లి, జగన్నాథం,లక్ష్మునాయుడు, టిడిపి శ్రేణులు చలుమూరి వెంకటరావు, గెద్ద అన్నవరం, రామచంద్రుడు,బీజేపీ నేత మనిపూరి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో అభిమానులు రక్తదానం చేశారు.



# పేదల దేవుడు వైఎస్సార్ ...

**- జిల్లా నేతల నివాళులు**



**శ్రీకాకుళం/నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని, పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవితకాలం గుర్తుంచుకోదగ్గ మహనీయుడని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం వైయస్సార్ కూడలి (7 రోడ్లు), మాజీ మంత్రి ధర్మాన నివాసం, నరసన్నపేటలలో నిర్వహించిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, వైయస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరైనందుకు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, 104, 108 వంటి ప్రాణరక్షక పథకాలతో పాటు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించారని, రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, వ్యవసాయం అభివృద్ధి కోసం జలయజ్ఞం ద్వారా 82 నీటిపారుదల ప్రాజెక్టులు ప్రారంభించి అపర భగీరథుడిగా నిలిచారని అన్నారు. అలాగే ఉద్యోగుల వేతనాల పెంపు, వృద్ధులకు పింఛన్ల పెంపు చేసి విలువలతో కూడిన సంక్షేమ పాలనను అందించారని పేర్కొన్నారు. నేడు ప్రతి వీధిలో ఒక ఎన్నారై, ప్రతి పేదవాడి ఇంట్లో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉన్నాడంటే, అది వైయస్ దూరదృష్టి, దార్శనికత వల్లే సాధ్యమైందని ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో అందించి, గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయాన్ని పండుగ చేసిన వ్యక్తి వైయస్సార్ అని ఆయన కొనియాడారు. రైతు పక్షపాతిగా, మాట తప్పని నేతగా నిలిచిన వైయస్సార్ చూపిన బాటలో ఆయన కుమారుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ, తండ్రి ఆశయాలను ఆచరణలో పెడుతున్నారు. అలాంటి మహానేతకు మనమందరం భక్తిపూర్వక నివాళులు అర్పిద్దామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామ్మనోహర్ నాయుడు తోపాటు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల రక్షణకు న్యాయ సేవల అండ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** షెడ్యూల్ కులాలు, తెగలపై దాడులు జరిగితే భయపడాల్సిన అవసరం లేదని, సంబంధిత చట్టాలను వినియోగించుకుని న్యాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు స్పష్టం చేశారు. మంగళవారం జె.ఆర్.పురం మండలంలోని కోస్టా గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ో% "పోలీసులు ఫిర్యాదు తీసుకోకపోయినా, బాధితులు నేరుగా ప్రైవేట్ కంప్లైంట్ రూపంలో కోర్టులో దాఖలు చేసుకోవచ్చు. ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ త్రైమాసికంగా కేసుల పురోగతిని సమీక్షించాల్సి ఉంటుంది" అని వివరించారు. పౌర హక్కుల రక్షణ చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వం రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్, ఎస్ఐ చిరంజీవి, పి.జగన్నాథరావు, పి.అసిరినాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం..



**నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత తెలియజేశారు. బోటనీ,కామర్స్, హిస్టరీ విభాగమునందు ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ సంబంధిత ధ్రువపత్రాలు ఒరిజినల్స్, ఒక జత జిరాక్స్ కాపీలతో కళాశాల పనివేళలో సెప్టెంబర్ మూడో తేదీ సాయంత్రం 5:00 లోపల సమర్పించవలసిందిగా సూచించారు. 4వ తేదీన ఉదయం 11 గంటలకు మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహింపబడుతుందని ఆమె అన్నారు. పీహెచ్డీ, నెట్, సెట్, ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

# రక్తదాతలను అభినందించిన ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసే వారు అసలైన హీరోలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని సింగుపురం పంచాయతీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. యువత రక్తదానంలో ముందుండాలని, రక్తదానం చేయడం వల్ల మరొకరికి జీవితాన్నిచ్చిన వారవుతారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృత్యువాత పడుతున్నారన్నారు. అపోహలు వీడి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు హీరోనే అన్నారు. జిల్లాలోని ప్రతిఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో టిడిపి నాయకులు కార్యకర్తలు,సింగుపురం యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజానేత వైఎస్ఆర్‌కు జోహార్లు



**జలుమూరు, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్:** మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన నాయుడు రాజశేఖర్. దేశంలో ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి.. ఈ రెండు పథకాలపై ఆకర్షితుడిని ఆయన పట్ల అభిమానం పెరిగింది.. పైగా పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా, మతాలకతీతంగా, బడుగు బలహీన, వర్గాల ప్రజలందరికీ ఈ రెండు పథకాలు ఎంతో మేలు చేకూర్చాయని తదుపరి మిగతా రాష్ట్రాలు ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎంచుకుని ఆయన పేరు నిలబెట్టడంతో పాటు అమెరికా వంటి దేశంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించడం మన రాష్ట్రానికి గర్వించదగ్గ విషయమని సామాజిక కార్యకర్త, యునైటెడ్ నేషన్స్ ఎగనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ అన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైంది?

**ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ**



**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉద్యోగులను మోసం చేశారని ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇంత వరకూ ప్రభుత్వం నుండి ఉద్యోగ వర్గానికి ఏ సానుకూల ప్రకటన రాలేదని అసలు ముఖ్యమంత్రికి ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలతో మాట్లాడే తీరికే లేదని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ప్రభుత్వాన్ని విమర్శించారు. నేడు ఆయన లక్ష్మీనర్సుపేట మండలంలో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తరక పేట,లక్ష్మీ నర్సు పేట కొమ్ము వలస, మోదుగువలస, స్కాట్ పేట మొదలైన పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమికోన్నత పాఠశాల యంబరాం నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికీ నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయి కనీసం ఒక డిఏ అయినా ఇస్తే బాగున్ను అనే ఆశతో ఎదురు చూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ వర్గంతో చీఫ్ సెక్రటరీ చేత ఉద్యోగ సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయించి తర్వాత జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో అసలు ఉద్యోగులకు అందవలసిన బకాయిలపై పిఆర్సీ, ఐఆర్ పై ల కనీస ప్రస్తావన చేయకుండా ఉద్యోగులు ఆశలపై నీళ్ళు చల్లారని ఆయన ఆవేదన చెందారు. 2023 జూలై 1 నాటికి 11వ వేతన సవరణ గడువు ముగిసిందని వేతన సవరణ గడువు ముగిసి రెండు సంవత్సరాలు దాటినా గత పిఆర్సీ బకాయిలు ఊసే లేదని ఐఆర్ ప్రస్తావన లేదని అసలు పిఆర్సీ చైర్మన్ నియామకమే చేయని ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చెత్త రికార్డును మూట గట్టుకుందని కూటమి ప్రభుత్వం తెచ్చిన 9 రకాల పాఠశాలల విధానం వికటించి దేశంలో అత్యధిక ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్న రాష్ట్రంగా మన రాష్ట్రం మారిందని దేశంలో ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాల సరాసరి దేశ సగటు 46.3% గా ఉంటే ఆంధ్రప్రదేశ్ దానిని అధిగమించి 50.7% ప్రవేశాలు ప్రైవేట్లో నమోదయ్యాయని ఎన్ఎస్ఓ సర్వే చెబుతున్నాయని కూటమి విధానాలు ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నాయని చెప్పకనే చెబుతున్నదని అయినా ఇప్పటికైనా కార్పోరేట్ పాఠశాలల తల్లుల ఖాతాలో డబ్బులు వేయడం మానేసి ఆ నగదు అంతా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి వెచ్చించాలని ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని లేని పక్షాన రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ఉద్యోగులే కంకణం కట్టుకుంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో మండల నాయకులు పి.రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ వారు సర్పంచ్ దిమ్మల అప్పారావుకు సత్కారం



**మునగపాక, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావును శ్రీ శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ వారి వ్యవస్థాపకులైన ఆత్మకూరు శంకర్రావు 94వ జయంతి వేడుకల్లో ప్రశంస పత్రం, మరియు మెమెంటో తో ఘనంగా సత్కరించారు, మునగపాక గ్రామంలో నాలుగుసార్లు ఐ మెడికల్ క్యాంపు, సుమారు 800 మందిని కంటి పరీక్షలు నిర్వహించగా, వీరిలో సుమారు 150 మందికి కంటి ఆపరేషన్ నిర్వహించి, కళ్లద్దాలు,మందులు పంపిణీ, పంపిణీ చేశామని, శంకర్ ఫౌండేషన్ వారు సహకారంతో ఈ మెడికల్ క్యాంపులో మా గ్రామ ప్రజలకు అందించామని సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.

## పోరాడి సాధించుకున్న ఆశ కార్యకర్తలకు అభినందనలు



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆశ డే సందర్భంగా ఈరోజు అచ్చుతాపురం, హరిపాలెం పిహెచ్సిలో ఆశ కార్యకర్తల సమావేశాలు జరిగాయి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మాట్లాడుతూ ఆశా కార్యకర్తల పోరాటాల ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్ 1,50,000/-లు, ఉద్యోగ విరమణ వయోపరిమితి 62 సంవత్సరములు, 180 రోజులు ప్రసూతి సెలవులు తదితర సమస్యలు సాధించుకున్నారని వేతనాల పెంపు ఇతర సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సి ఉందని,అందుకు తగిన విధంగా ఇంకా ఐక్య పోరాటాలు చేయాల్సి ఉందని అన్నారు. ఆశ వర్కర్లు మాట్లాడుతూ గర్భిణీలను గ్రామాల నుండి పీ.హెచ్. సి. కి తీసుకు వచ్చేటప్పుడు, మరియు ఏరియా హాస్పిటల్ కి తీసుకు వచ్చేటప్పుడు ఆశా వర్కర్లకు ప్రభుత్వము టి.ఏ.,మరియు డి.ఏ.లు ఇవ్వాలని కోరారు. ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి తిరిగి పేషెంట్లకు వైద్య సేవలు అందించే క్రమంలో మరల హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ( హెచ్. డబ్ల్యు.సి.) వచ్చి పనిచేయడం వల్ల అధిక పని భారం పడుతుందని వ్యక్తం చేశారు. ఈ బాధ్యతలు హెచ్. డబ్ల్యూ. సి. కి ఎవరినైతే కేటాయించారు వారు మాత్రమే ఆ పని చేయాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వము, అధికారులు మా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పి. ఎఫ్., ఇ.ఎస్.ఐ., ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కే సోమనాయుడు మంగమ్మ కొండమ్మ దేవుడమ్మ పార్వతి, లక్ష్మీ, శ్రీదేవి, వెంకటలక్ష్మి,ఝాన్సీ, హైమా, తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం జన్మదినం

**- సేవా కార్యక్రమంలో జనసైనికులు**



**మునగపాక, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని నాగులపల్లి అంగన్వాడి కేంద్ర సమీపంలో మండల కోర్ కమిటీ సభ్యులు కర్రీ వాసు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, అంగన్వాడి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు, అలాగే మండలజనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, పాలిపిని సత్యనారాయణ, మొల్లేటి ఆనంద్, బొడ్డేడ అప్పలనాయుడు,పల్లె నర్సింగరావు, కాండ్రేగుల గాంధీ, మునగపాక పీహెచ్సీలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు, మండల జనసేన కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు, ఈ కార్యక్రమంలో బుద్ధ వీరు నాయుడు, మల్లదన, మొల్లేటి రాంజీ, ఎలక రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్,నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ లు మునగపాక గ్రామంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన వ్యక్తి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పేరు చెబితే గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ పథకం అన్నారు,అటువంటి పథకాలను పరిపాలనా చేసిన వ్యక్తి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని , కూటమి ప్రభుత్వం యొక్క రాక్షస పాలనపై,ఎన్నికల్లో ఏవైతే ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆడారి గణపతి ఆచ్చినాయుడు,పెంటకోట సోమ సత్యనారాయణ, సర్పంచులు ది మ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, దాసరి అప్పారావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, దొడ్డి వరాహ, కాండ్రేగులనుకరాజు, సుందరపు తాతాజీ,కాండ్రేగుల జగన్, ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు,సూరిశెట్టి రాము, మల్ల కాశి సురేష్, మద్దాల వీరు నాయుడు, పెతకం శెట్టి రామజోగి నాయుడు, ఇల్ల నాగేశ్వరరావు, బొడ్డేడ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు

### తప్పికపోయిన ఇద్దరు యువకులను

## 10 గంటల్లో చేదించి...

**కుటుంబ సభ్యులకు అప్పగించిన అచ్చుతాపురం పోలీసులు**



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు కాబడిన కేసు క్రైమ్ నెంబర్.171/25 యు/హెచ్ బై మిస్సింగ్లో ఇద్దరు పిల్లలు ఇంటి నుంచి తల్లిదండ్రులకు చెప్పకుండా, తల్లిదండ్రులు మందలించారనే కోపంతో అనకాపల్లి రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కి వెళ్లిపోవడం జరిగింది ఫిర్యాదురాలు బొద్ధపు కల్పన వైఫ్ ఆఫ్ రమేష్ అచ్చుతాపురం మండలం కొండకర్ల గ్రామం, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంబంధిత వివరాలు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపిఎస్ మరియు ఎస్డిపిఓ పరవాడ వి. విష్ణు స్వరూప్ ఆదేశాల మేరకు వెంటనే ఒక టీమును నియమించి సదరు పిల్లల యొక్క ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నించగా సదరు పిల్లలు తప్పిపోయినటువంటి బంధపు సందీప్ కుమార్ సన్నాఫ్ రమేష్, 14 సంవత్సరాలు, 2) ఇందల తేజ ఎస్ ఓ (లేట్) సత్తిబాబు, 14 సంవత్సరాలు, కొండకర్ల, అచ్యుతపురం మండలం వీరును గూడూరు రైల్లో ప్రయాణిస్తుండగా, తప్పిపోయిన పిల్లలను పట్టుకోవడం జరిగింది. సదరు కేసును ఫిర్యాదు అందిన 10 గంటల లోపే పట్టుకొని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది.

## కోనెంపాలెం గ్రామంలో వినాయక మహోత్సవం





**అచ్యుతాపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కోనెంపాలెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకుడు కూండ్రపు వెంకునాయుడు స్వయంగా ఆర్థిక సహాయం చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోనెంపాలెం గ్రామంలో వెంకటరమణ ముర్తి పాట మరియు అచ్యుతాపురం కేంద్రంలో చిరుతలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉత్సవానికి సమీప గ్రామాల నుండి కూడా భక్తులు వచ్చి పాల్గొన్నారు. భక్తుల పెద్ద సంఖ్య ఉత్సవంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు, యువత ఉత్సవంలో చురుకుగా పాల్గొని వాతావరణాన్ని ఉల్లాసభరితంగా తీర్చిదిద్దారు. వేదికపై భక్తులను అలరించే స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా ప్రదర్శించబడ్డాయి. ఈ వేడుకలో పి.చిన్న, ఎల్.మహేష్, పి.రవి, పి.కొండబాబు మరియు అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ కూండ్రపు విమల నాయుడు పాల్గొన్నారు. భక్తులు, స్థానికులు ఉత్సవం ఎంతో వైభవంగా, ఆనందంగా జరిగిందని తెలిపారు.

## నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో 25000 మందికి భారీ అన్నదానం



**నర్సీపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం అబీద్ సెంటర్ నూకాంబిక ఆలయం వద్ద నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో 22 అడుగుల ఎత్తైన మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన సతీమణి నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , తనయుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మంగళవారం సాయంత్రం దర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని ప్రతిష్టించడం సమాజానికి ఒక మంచి సందేశమని, 22 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను అభినందిస్తున్నానని తెలిపారు. అలాగే ఈ నెల 6వ తేదీ శనివారం నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో 25000 మందికి నిర్వహించనున్న భారీ అన్నప్రసాద కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక యూత్ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**- నియోజకవర్గంలో వివిధ మండలాలలో పలు సేవా కార్యక్రమాలు**

**- మెగాస్టార్ స్ఫూర్తితో రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- పోటా పోటీగా పాల్గొన్న జనసైనికులు**

**- జనసేన టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్**





**టెక్కలి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక సందర్భంగా మండలంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జన సైనికులు కలిసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో జనసేన సైనికులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారుగా 150 మంది రక్త దాతలు పాల్గొన్నట్లు కిరణ్ తెలిపారు. అనంతరం కిరణ్ కుమార్ మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నత స్థానానికి చేరుకోవాలని, మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని, మెగాస్టార్ స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు జనసైనికులు చేస్తారని అన్నారు. నియోజకవర్గంలో టెక్కలితోపాటు సంతబొమ్మాలి,కోటబొమ్మాలి, నందిగాం మండలాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఎండల మల్లన్నకు 40 కేజీల విభూదితో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. అనంతరం రక్తదానం శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మల మండల అధ్యక్షులు పోగోటి అనిల్ కుమార్, నియోజకవర్గ నాయకులు కుమారస్వామి, గవరయ్య, త్రివేణి రావు, వెంకటరమణ, భాస్కరరావు, సోమేశ్, జనార్ధన, సుధీర్, లక్ష్మణరావు, గురయ్య, సాయి, స్వాదిన్, రాజారావు, రమేష్ మరియు జన సైనికులు, అభిమానులు, మెగాస్టార్ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌ను కలిసిన మాజీ మంత్రి శివాజీ



**పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మాజీ కేంద్రమంత్రి,గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును మంగళవారం మాజీ మంత్రి గౌతు శివాజీ విజయనగరంలో మార్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.సింహాచలం దేవస్థానం ప్రసాదంను గవర్నర్ అశోక్ గజపతిరాజు కు అందజేశారు. మాజీమంత్రి గౌతు శివాజీ వెంట విజయనగరం ఎంపీ అట్టాడ అప్పలనాయుడు,సాలూరు మాజీ ఎమ్మెల్యే భంజీ దేవ్ లు ఉన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండలం దంత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన జనసేన నాయకులు పెన్నులు , నోట్‌బుక్‌లు మంగళవారం అందజేశారు. ప్రతి యేడాది పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క సోమేశ్వరరావు, లండ పవన్‌కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**టెక్కలి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం టెక్కలి వైయస్సార్ జంక్షన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ వైఎస్ఆర్సీపీ నాయకులు కలిసి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం టెక్కలిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు ఎర్ర చక్రవర్తి,గురునాథ్ యాదవ్, సుగ్గు రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ నాయకులు అన్నెపు రామారావు, కురమాన బాలకృష్ణారావు, ఎన్ని మన్మధరావు, భీమారావు టెక్కలి,నందిగాం, కోటబొమ్మాలి సంతబొమ్మాలి మండలాల ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, టెక్కలి సర్పంచ్ గొండేల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు పీత హేమలత, నాలుగు మండలాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ, మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ



**నందిగాం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలం, శివరాంపురం పంచాయతీ లో బడబంద, కోటిపల్లి, కోటియ కొండపేట గ్రామాలలో జనసేన పార్టీ నందిగాం మండల అధ్యక్షులు తాడేల చిరంజీవి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,రేషన్ డీలర్ కుర్మాపు కృష్ణారావు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు....

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత అన్నారు. పట్టణంలో 13వ వార్డులో రూ.11లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వార్డుల్లో విడతల వారీగా మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తమ మద్దతును తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి,13వ వార్డు ఇంచార్జ్ తమ్మినేని విద్యాసాగర్, టీడీపీ పట్టణ అద్యక్షులు సంపదరావు మురళీరావు, టిడిపి నాయకులు బోర గోవిందరావు, పి.వి.వి.కె రాజు, బోయిన బాలకృష్ణ, కాంట్రాక్టర్ కూన ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు వైయస్సార్



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని వైస్ ఎంపీపీ. సవర ఆది నాయుడు అన్నారు.మంగళవారం మెలియాపుట్టి మండలంలో ని తూముకొండ గ్రామంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఆది నాయుడు మాట్లాడుతూ ... వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలం ప్రజలకు ఒక స్వర్ణ యుగమని అభివర్ణించారు. ఆరోగ్యశ్రీ,, 108, ఇందిరమ్మ ఇల్లు, అర్హత ఉన్నవారికి రేషన్ కార్డులు , రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,పెన్షన్లు వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్ కే దక్కిందన్నారు. పేదల అభివృద్ధికి ,రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహానేత వైయస్సార్ అని అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామ సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, ఉమా శంకర్, నరేష్, రమేష్ ,వెంకన్న ,ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై వినతి పత్రం అందించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు

సారవకోట, సెప్టెంబర్ 2 ,మేజర్ న్యూస్: యూరియా కొరత వలన రైతులు ఇబ్బందులు పడుతున్న కారణంగా కూటమి ప్రభుత్వం రైతులు పరిస్థితులను తెలుసుకొని స్పందించియూరియా కొరత లేకుండా రైతులను తక్షణమే ఆదుకోవాలని ఈ పరిస్థితి ఎన్నడూరాలేదనిసారవకోట మండలం ఉప తహసిల్దారు వారికి మంగళవారం వినతిపత్రం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు వరుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు వినతి పత్రంసమర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గునుపురం రామారావు సర్పంచులు కే శంకర్ బాబు బాడనకృష్ణారావు కే బాబురావు తంగి వెంకటరమణసాధు కిరణ్ డిఎల్డిఏ చైర్మన్ మాజీ ఎంపీపీ గెల్లంకి వెంకటరావు మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు గొర్లె ఢిల్లీ రావు వైయస్సార్సీపి మండల స్థాయి పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి కోరారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బందితో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కావడం, వీధులు గృహాల పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి దోమలు ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉందన్నారు. వీటివలన అతి సారా, మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి జ్వరాలకు ప్రజలు గురయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యాధులు ఉధృతం కాకుండా ఆరోగ్య సిబ్బంది పంచాయతీ అధికారులు పారిశుధ్య సిబ్బంది ని సంప్రదించి త్రాగునీటి పథకాలు ప్రతిరోజు క్లోరినేషన్ చేయించాలని సూచించారు. డ్రైనేజీలు శుభ్రం చేయించాలని, వీధిలోని తడి పొడి చెత్తలను డంపింగ్ యార్డుకు తరలించే విధంగా పంచాయతీ సిబ్బందిని చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల గౌరవభావంతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**సబ్బవరం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని. జనసేన పార్టీ యువనేత వెన్నెల నరేష్ అమృతపురం ప్రభుత్వ పాఠశాలకు. 2 లక్షల 50 వేల రూపాయలతో. క్రికెట్ వాలీబాల్ టెన్నిస్ కబాడీ ఆడుకోవడానికి.ఆట స్థలానికి కావలసిన సామాన్లు ప్రహరీ గోడ నిర్మాణంసమకూర్చడం జరిగింది. సబ్బవరం మేజర్ పంచాయతీ లో మంగళవారం .ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజును పురస్కరించుకొని. గొట్టివాడలో గల. బాలుర వసతి గృహంలో కేకును కట్ చేసి . అనంతరం సబ్బవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు. పవన్ కళ్యాణ్ గారి పేరు మీద. పళ్ళు రొట్టెలు. పాల పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని. సబ్బవరం గ్రామ దేవత .శ్రీ .దుర్గమాంబ ఆలయంలో. 108 కొబ్బరికాయలతో పవన్ కళ్యాణ్ పేరు మీద అభిషేకం చేయించి. కొబ్బరికాయలు కొట్టి పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

ఈ చక్కని కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన కళ్యాణ్ గారు నిండు నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని. అలాగే రాబోయే రోజుల్లో .ఇంకా మంచి పదవులు అధిరోహించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కార్యకర్తలు దుర్గ మాంబ అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో .గండి దుర్గాప్రసాద్, మజ్జి శివకుమార్, నెక్కెళ్ళ కెవిన్, వెన్నెల నరేష్, సబ్బవరపు రవి, సరిపల్లి విష్ణు, సుంకర శివ, ఈరోతి తరుణ్ కుమార్, కడియం ఉమామహేష్, గండి వెంకటరమణ, పిల్లల అప్పలనాయుడు,లోకిరెడ్డి శంకర్, సింగంపల్లి సురేష్, గండి నవీన్, బొబ్బిలి కిరణ్, రంధి లక్ష్మణ్, బలిరెడ్డి ప్రసాద్, తోట సతీష్, గుజ్జ అప్పారావు ( వెన్నెల రెస్టారెంట్ ), గండి హర్ష, ప్రణయ్, గండి విజయ్, సబ్బవరపు లక్ష్మణ్, శ్రీను అమృతపురం పట్నాల హరీష్, ఎల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలని భిక్షాటన




**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో కార్మికులు అచ్యుతాపురం జంక్షన్ లో భిక్షాటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కర్రీ నాయుడు ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు నష్టపోతారు వీరికి వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 25000 భృతి ప్రతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని ఇన్సూరెన్స్ ,ఫైన్ లు వంటివి రద్దు చేయాలని ఉబర్, వాలా వంటి సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని ,డీజిల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని ,ఆటో కొనుగోలుకు ఐదు లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచదారల పైడికొండ, కూండ్రపు వరబాబు ,సతాడ బంగారు రాజు ,ధర్మ రెడ్డి సన్నిబాబు ,పోలవరపు దుర్గ సంతోష్, రామకృష్ణ బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక అన్న సమారాధన

**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని సమారాధన సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత ఘనంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో స్థానికులు, గ్రామస్తులు సానుకూలంగా పాల్గొని, దేవుళ్లకు పూలమాలలు అర్పించడం, అన్నదానంలో సహకరించడం ద్వారా వేడుక విజయవంతమైంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమాజంలో ఐక్యత మరియు భక్తి భావన మరింత బలోపేతం అయింది. సర్పంచులు పంచదార్ల పైడిరాజు, గొలగాని నవీన్, ఈగల గంగరాజు, ఊరిటి శివాజీ, చొప్ప రాము ముఖ్యంగా పాల్గొన్నారు. యువత, మహిళలు, వృద్ధులు, పిల్లలు అందరూ కలిసి కార్యక్రమాన్ని మరింత జీవంతంగా తీర్చిదిద్దారు. వారందరి సహకారం మరియు భాగస్వామ్యంతో ఈ ఘన సమారాధన విజయవంతంగా ముగిసింది, గ్రామంలో భక్తి, ఐక్యత మరియు సేవా భావన మరింతగా ప్రబలింది.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు.



**పాయకరావుపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పాయకరావుపేటలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,వైకాపా పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు, వైకాపా నాయకులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా, మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జగతా శ్రీను,ధనిశెట్టి బాబురావు, ఇసరపు తాతారావు,పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి బాబి,సుందర లత,దేవవరపు రాజేష్ ఖన్నా,దోమాడ సుందర్రావు,చోడిపిల్లి శ్రీనివాస్, వైకాపా పార్టీకి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేగాడలో వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి సహాయం

## ప్రతీ సంవత్సరం ధన సహాయం చేస్తూ వస్తున్న ముత్యాల వెంకటేశ్వరావు కుటుంబం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** వినాయకుని నవరాత్రి వేడుకలలో అన్నసమారాధన అంటే భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అందరూ కలిసి భోజనం చేయడం అని ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం, స్థానిక నరసింగరావుపేటలోని ఎంవిఆర్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కసింకోట మండలం తేగాడ లో వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అలాగే నర్సింగరావుపేటలో గల వరసిద్ధి వినాయక సంఘం వారు గురువారం నిర్వహించబోయే అన్న సమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 5,వేల రూపాయలను ధన సహాయంగా అందించారు.ఈ సందర్భంగా ముత్యాల రాజేష్ మాట్లాడుతూ, హిందూ పంచాంగం ప్రకారం వినాయక చవితిని గణేశుని జన్మదినంగా జరుపుకుంటారన్నారు . జ్ఞానం, సంపద కోసం ప్రతీ ఒక్కరూ గణేశుడిని పూజిస్తారన్నారు . దీనిలోని భాగంగానే కసింకోట మండలం త్యాగాడ,నరసింగరావు పేట ప్రాంతానికి చెందిన గణపతి భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నసమారాధన కు తమ వంతు ధన సహాయం చేసామన్నారు. ఈ మేరకు ముత్యాల రాజేష్ కుటుంబానికి యూత్ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో సత్తా చాటిన పలాస విద్యార్థులు



**పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక జాబ్ మేళాలో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.టాటా గ్రూప్,ఎంఆర్ఎఫ్ మరియు స్నిడర్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాయి.ఈ సందర్భంగా పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 40 మంది విద్యార్థులు పాల్గొనగా, అందరూ వివిధ సాంకేతిక నైపుణ్య ఉద్యోగాలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.జూనియర్ టెక్నీషియన్ ఉద్యోగాలు 23 మంది,మిషన్ ఆపరేటర్ ఉద్యోగాలకు 11 మంది (ఎంఆర్ఎఫ్ కంపెనీలో), అసెంబుల్ ఆపరేటర్ ఉద్యోగాలు 6 మంది (స్నిడర్), ఎంపికైన వారు చెన్నై, హైదరాబాద్ నగరాల్లో విధులు నిర్వర్తించవలసి ఉంటుంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా, రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక అవుతున్న కళాశాలగా పలాస గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ పి.వెంకటరమణ,అధ్యాపకులు శ్రీనివాస్ పట్నాయక్,హేమాచలం,హేమరాజు,గిరిజ తదితర కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనముగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు మెలియాపుట్టి మండల కేంద్రంలో జన సైనికులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మెలియాపుట్టి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరిట జనసేన సైనికులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనసేన నాయకులు దుక్క బాలరాజు కేక్ కట్ చేసి నాయకులకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని 20 24 ఎన్నికలలో శత శాతం విజయాలు సాధించారని అన్నారు. గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు నక్క గోపమ్మ ,పళ్ళ మజ్ను, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, అంకడాల వేణుగోపాల్, నల్ల కాంతం చిన్ని కృష్ణ, ఈశ్వర్ రెడ్డి, రేఖాన ఢిల్లీ శ్వరరావు, కే వాసుదేవరావు, కృష్ణారావు, విజయ్ కుమార్, సత్యనారాయణ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వీరే

**పెదబయలు, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో దసరా నవరాత్రుల మహోత్సవాలు శ్రీ దేవి మోద హరిహరపుత్ర మోటారు యూనియన్ ద్వారాలో ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సమరెడ్డి పూర్ణయ్య, గండేరు జీవన్ కుమార్ సర్వ శిద్ధి రాము తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో దసరా నవరాత్రుల మహోత్సవాల దేవాలయంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో ఏకాగ్రేయంగా ఎన్నికయ్యారు ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడది జరుగు శరన్న నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది కూడా దసరా నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తమ సహాయాసత్తులు కృషి చేస్తామని మోటారునియన్ ఓనర్లు డ్రైవర్లు చెక్కర్లు ప్రతి ఒక్కరూ తమ సహాయ సాకారాలు అందించాలని వారు కోరారు.

## విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలి

### ఇంటర్ విద్య డివిఈఓ ఆర్.సురేష్ కుమార్



**పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఆలోచించగలిగితే వారిలో ప్రశ్నించేతత్వము అలవడుతుదని, ఈ దిశగా అధ్యాపకులు చొరవ చూపాలని ఇంటర్ విద్య డివిఈవో ఆర్. సురేష్ కుమార్ అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించిన ఆయన అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటినుంచే ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుల రికార్డులను, కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉజ్వల భవితకు ఇంటర్ పునాది కావాలని ఇందుకు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు మేలు



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ అన్నారు. మంగళవారం మెళియాపుట్టి మండలంలోని రట్టిని గ్రామం లో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలను అరికట్టేందుకు ఈ స్మార్ట్ కార్డ్ ఉపయోగపడుతుందని తెలిపారు.పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం నల్ల బజారుకి తరలిపోకుండా నివారించవచ్చన్నారు. క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ జెన్న, ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, పంచాయతీ కార్యదర్శి, మున్నా, చరణ్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## “బార్బరిక్” చిత్రం ఉత్తమ కుటుంబ కథ చిత్రం...



**నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** యువ దర్శకులు మోహన్ శ్రీవాత్సవ రూపొందించిన బార్బరిక్ చిత్రం ఉత్తమ కథాచిత్రమని రాష్ట్ర కలింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం సుసరాం గ్రామానికి చెందిన శ్రీవాత్సవ సామాజిక స్పృహ ఆధ్యాత్మిక చింతనతో, నేటి యువతరానికి స్ఫూర్తినిచ్చే చిత్రాన్ని నిర్మించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ బార్బరిక్ చిత్రాన్ని చూసి యువ దర్శకులకు చేయూతనందించాలన్నారు.

చారిత్రక విషయాన్ని నేటి తరానికి మేలవిస్తూ రూపొందించిన ఈ చిత్రం అద్భుత విజయాన్ని సాధించిందని ఆయన అన్నారు. సామాజిక రుగ్మతలను ప్రతిబింబిస్తూ అశ్లీలత లేకుండా కుటుంబమంతా చూడదగ్గ సినిమాగా రూపొందించడం యువ దర్శకుడు ప్రతిభకు నిదర్శనం అన్నారు. కౌరవుల పాండవుల మధ్య జరిగిన యుద్ధంలో పోరాడిన బార్బారిక్ త్రిభాన సిద్ధాంతాన్ని ఉదాహరణగా తీసుకుని ఈ చిత్రాన్ని నిర్మించడం అత్యద్భుతమన్నారు.నేటి యువత గంజాయి, మాదకద్రవ్యాలకు ఎలా అలవాటు పడుతున్నారు తల్లిదండ్రులను ఎలా మోసగిస్తున్నారు, నేరాలకు ఎలా పాల్పడుతున్నారో అన్న విషయాలను చిత్ర దర్శకుడు అద్భుతంగా చిత్రించారని, తల్లిదండ్రులు పర్యవేక్షణ లోపం యువత ఎలా పెడదారిని పడుతున్నారో చిత్రంలో ప్రదర్శింపజేసి కనువిప్పు కలిగించారన్నారు.

నేటి తల్లిదండ్రులు యువత ప్రతి ఒక్కరూ చూడదగ్గ చిత్రమని రోణంకి కృష్ణం నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మహోన్నత వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్ సొంతం

### -డిప్యూటీ సీఎం పవన్ పుట్టిన రోజు వేడుకలు

### -జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాజకీయాల్లో మహోన్నతమైన వ్యక్తిత్వం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సొంతమని పలువురు కూటమి నాయకులు అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో మంగళవారం బ్రిడ్జి డౌన్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు మాట్లాడుతూ అభిమానులు అంటే ఇలా ఉండాలి అనేలా ఆదర్శంగా జన సైనికులు నిలిచారని అన్నారు. పవన్ స్ఫూర్తితో సేవా కార్ర్యకమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ రక్తందానంతో సేనానికి జన్మదిన కానుకను జనసేన నాయకులు ఆధ్వర్యంలో సుమారు 68 మంది యువకులు రక్తదానం చేసి కానుకగా అందించారు. మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, బిజెపి కన్వీనర్ పేడాడ సూరపు నాయుడు, టీడీపీ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, కొత్తకోట పిఎసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్, మండల జనసేన అధ్యక్షులు వీరఘట్టపు బాలమురళి, తదితరులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ప్రభుత్వ పదవి చేపట్టిన తర్వాత పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. అనంతరం అక్కడికి హాజరైన జన సైనికులకు, అభిమానులకు డొక్కా సీతమ్మ భోజన సదుపాయం కల్పించారు. కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాల్యవివాహాలు అరికట్టాలి :జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్:** జిల్లాలో బాల్యవివాహాలు జరుగకుండా అరికట్టాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, శిశుసంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బాల్యవివాహాలు, కౌమారదశలో గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు బాలింతలలో పౌష్టికాహారలోపం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, తద్వారా కౌమార దశలో గర్భం దాల్చకుండా నిరోదించవచ్చునని జిల్లా కలెక్టరు తెలిపారు. అటువంటివి జరిగినట్లయిన సంబంధిత పరిధి అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అవగాహన సదస్సులు మండల, గ్రామ స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ, మాతాశిశుసంక్షేమశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పిల్లలు,గర్భిణీలు,బాలింతల యొక్క డేటా రెండుశాఖల వద్ద ఒకే విధంగా ఉండాలని తెలిపారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు, బాలింతలకు వారు ఆరోగ్యంగా ఉండేటట్లు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎం. హైమావతి, ఐసిడిఎస్ ప్రోజెక్టు అధికారి ఎన్.సూర్యలక్ష్మి, మెడికల్ అధికారులు, ఐసిడిఎస్ ప్రోజెక్టు అధికారులు పాల్గొన్నారు.

## కైట్స్ కళాశాలలో బ్రాండిక్స్ క్యాంపస్ డ్రైవ్



**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** కైట్స్ కళాశాలలో బ్రాండిక్స్ సంస్థ క్యాంపస్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ మరియు డిప్లొమా పూర్తి చేసిన సుమారు 300 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వారికి మౌఖిక మరియు వ్రాత పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో ?15,000 స్టైపెండ్ ఇవ్వబడుతుంది. శిక్షణ పూర్తయిన తరువాత, ప్రమోషన్ ఆధారంగా వారికీ ?25,000 వేతనం అందజేయబడుతుందని కంపెనీ వెల్లడించింది. క్యాంపస్ డ్రైవ్‌లో బ్రాండిక్స్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ షహజాది షైక్ , హెచ్ ఆర్ అమూల్య పాల్గొన్నారు. వారు అభ్యర్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాలు, వృత్తిపరమైన శిక్షణల వివరాలు అందించారు. బ్రాండిక్స్ సంస్థ ఈ క్యాంపస్ డ్రైవ్ ద్వారా నైపుణ్యవంతమైన యువతను ఎంపిక చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ ప్రతినిధులు, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్యాంపస్ డ్రైవ్‌లు కొనసాగిస్తామని తెలిపారు.

## సమత సిడి ప్రాజెక్ట్ ఆశ్రమంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా తోట నగేష్



**పాయకరావుపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట అంబేద్కర్ కాలనీలో సమత సిడి ప్రాజెక్ట్ “ఆశ్రమం”లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జనసేన నాయకుడు తోట నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం తోట నగేష్ చేతులు మీదుగా నిత్యవసర సరుకులు,స్వీట్స్,బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్ చక్రధర్,యేసు,పెదపాటి మేఘ రంజన్, వార్డు మెంబెర్స్ తాటిపాక లోవరాజు,పల్లా ప్రసాద్, దేవాది మంగాదేవి,ఇంజరపు సూరిబాబు, ఇంజరుపు నరసింహ మూర్తి, పెంకే శ్రీను, ముక్కుడిపల్లి నాగరాజు,కువల కుమార్, కర్రి శ్రీను,జగతా శ్రీధర్,పల్లా బాల,చిరుకూరి నాగార్జునదండా లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**నర్సీపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** నాతవరంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నాతవరంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు జనసైనికులను హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు. జన సేన నాయకులు పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని నాతవరం పోలీస్ స్టేషన్ పక్కన జనసేన పార్టీ కార్యాలయంను ప్రారంభించనున్నట్లు జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి భారీ ఎత్తున మహిళలకు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. జనసేన నాయకులు, పార్టీ క్రియాశీలక సభ్యులు, వీర మహిళలు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అచ్యుతాపురం, ఆగస్టు 2, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండల కొండకర్ల లో చోడపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చోడపల్లి పంచాయితీ జనసేన యువకులు అందరూ పాల్గొన్నారు అనంతరం కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్ లో విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## మొగిలిపురంలో మెగారక్తదాన శిబిరం



**సబ్బవరం, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ ఆఫ్ ది నేషన్ శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారి పిలుపుమేరకు మెగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది మరియు మొగలిపురం ఎంపీపీ స్కూల్ లో పిల్లలకు స్టేషనరీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో కూటమి జనసేన పార్టీ నాయకులు తమరాన సత్యనారాయణ మేడపాటి రాము గండి కిషోర్ గండి కుమార్ మేడపాటి శ్యామ్ బైలపూడి లక్ష్మణ వంశీ పాల్గొన్నారు.

## రీ సర్వేలో అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయండి

### మేడివాడ వీఆర్వో సాంబ



**రావికమతం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడలో రీ సర్వే జరిగిన భూములలో అభ్యంతరాలు ఉంటే సచివాలయంలో ఫిర్యాదు చేయాలని వీఆర్వో సాంబ మంగళవారం గ్రామంలో దండోర వేయించారు.. మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సర్వేయర్లు గత నెల రోజులుగా ఈ గ్రామంలో భూములు రీ సర్వే చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఇంతవరకు సుమారు 2వేల ఖాతాలకు సంబంధించి రోవర్ సహాయంతో సర్వే చేసి భూముల విస్తీర్ణాన్ని గుర్తించామని తెలిపారు. ఈ యజమానులకు వ్యక్తిగతంగా 90 నోటీస్ కూడా అందజేశామని చెప్పారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే సచివాలయంలో ఫిర్యాదు చేయాలని దండోరా ద్వారా గ్రామస్తులకు తెలిపారు.

# క్రీడాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### బి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి అంపోలు జైల్ రోడ్డు, పాత్రనివలస ప్రాంతాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా క్రీడల కిల్ల అని ఎందరో ప్రతిభ కలిగిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. సరైన క్రీడ మైదానం లేక ఎందరో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి మినీ స్టేడియాలు నిర్మించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా సత్తాను పెంచి క్రీడాకారులకు అండగా నిలుస్తుందని చెప్పారు. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, సీనియర్ క్రీడాకారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన నాయకులు



**సారవకోట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సారవకోట మండల కేంద్రంలో ఉన్న ఉన్న ఆయన విగ్రహం వద్దకు వైఎస్ఆర్సిపి నాయకులు వచ్చి మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆయన విగ్రహంకు జ్యోతి ప్రజ్వలన మరియు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పాలిట నిస్వార్ధంతో రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి పాలన చేసిన ఘనత ప్రజల గుండెల్లో దేవుడై ఉండిపోయారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి పార్టీ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గునుపురం రామారావు డి ఎల్ డి ఏ చైర్మన్ నక్క తులసీదాస్ మాజీ ఎంపీపీ గెల్లంకి వెంకటరావుపలువురు సర్పంచులు కె శంకర్ బాబు పల్లి కృష్ణమూర్తి బాడన కృష్ణా రావు కే బాబురావు సాదు కిరణ్ తంగి వెంకటరమణ ఈ సాయి షణ్ముఖరావు తాడేల రామదాసు పొన్నాడ మోహన్ రావు మాజీ సర్పంచులు గొర్లె ఢిల్లీ రావు కాల సింహాచలం ఎంపీటీసీలు రెడ్డి పాపయ్య రావాడ శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ మెండ సూర్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి యాలశ్యాంసుందర్రావు మండల పార్టీ ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య యువ నాయకులు ఎడ్ల రంగయ్య సర్పంచ్ ప్రతినిధి మద్య అప్పన్న పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రక్తదాతలే నిజమైన హీరోలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపడగలిగిన హీరోలే రక్తదాతలని కొనియాడారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో జిల్లా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున మంగళవారం నిర్వహించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే గొండు శంకర్ పవర్ స్టార్ ,మెగా ఫ్యామిలీ అభిమానుల కేరింతల నడుమ కేక్ ను కట్ చేసారు. అభిమానులకి పంచి పెట్టారు. అలాగే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేసారు. రక్తదాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తం ఎంతో దోహదపడుతుందన్నారు. రక్త నిల్వలు అవసరాలకు తగ్గట్టుగా లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పవర్ స్టార్ ఫ్యాన్స్, మెగా ఫ్యామిలీ అభిమానులు అంతా కూడా విరివిగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ మెగా స్టార్ చిరంజీవి ఇచ్చిన స్పూర్తితో మెగా అభిమానులు రక్తదానం చేసేందుకు ఎప్పుడు ముందుఉంటారన్నారు. అన్నయ్య చిరంజీవి పిలుపు మేరకు సేవా కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే మెగా అభిమానులకి పండుగ రోజన్నారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏడాది లాగనే ఈ సంవత్సరం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసామన్నారు. రక్తదానం చేసిన వారందరికి కూడా ఆయన



అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంత ఆద్వర్యంలో సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, సీనియర్ జర్నలిస్ట్ ఎం.సుధీర్ వర్మ , ఈవెంట్ ఆర్గనైజర్ సాయిబాబా, అఖిల భారత చిరంజీవి యువత ఉద్దరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్,న్యూట్రిషన్ కోచ్ నాగరాజు , పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా నేతలు గొర్లె కిరణ్ కుమార్ ,పి. కిరణ్ రెడ్డి, ,పెయ్యల చంటి,కెల్ల గిరి , సంతోష్ ,విజయ్ ,అంబేద్కర్ ,అబ్బాస్ ,మణిలతో పాటు రామ్ చరణ్ యువత ప్రతినిధులు మజ్జి గౌతమ్ ,పంకు మురళీ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు తైక్వాండో నవీన్ ,సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ , వరుణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు శీర రాజులతో పాటు మెగా ఫ్యామిలీ హిరోల అభిమానులు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు జరుగగా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వరం శ్రీకాకుళానికి ఒక బ్రాండ్

### -వరం 5వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్

### - 100 మంది తలసీమియా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కి దివంగత నేత మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరహనరసింహం ఓ బ్రాండ్ అని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. దివంగత నేత మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరహనరసింహం (వరం) 5వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద వరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 100 మంది తలసీమియా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అక్కడ ఉన్న వరం పంచలోహ విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పైడిశెట్టి జయంతి, అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, పైడిశెట్టి బెనర్జీతో కలిసి ఎమ్మెల్యే శంకర్ పాటు కళింగ వైశ్య పెద్దలు, స్థానిక నాయకులు, అభిమానులు, స్నేహితులు, సన్నిహితులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధిగా, కళింగ వైశ్య జాతి కుల పెద్దగా తనదైన శైలిలో ప్రజా నాయకుడిగా ఎవరూ చేయలేని సేవా కార్యక్రమాలు దివంగత నేత మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరహనరసింహం చేశారని ఆయన గుర్తు చేశారు. నేడు మన మధ్య లేకపోయినా తండ్రి ఆసియాలను కొనసాగిస్తూ కుటుంబ సభ్యులు సమాజ సేవలో నిరంతరం ముందుంటున్నారని తెలిపారు. తండ్రి ఆశయాలను ఆచరణలో పెడుతూ ముందుకు సాగాలని వారిని అభినందించారు. మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్



పైడిశెట్టి జయంతి మాట్లాడుతూ తన తండ్రి చూపిన బాటలోనే తామంతా నడుస్తున్నామని చెప్పారు. సంఘం పెద్దలు సూచనలు సలహాలతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పైడి వేణుగోపాల్, డాక్టర్ దానేటి శ్రీధర్, మాధారపు వెంకటేష్, పాండ్రింకి శంకర్ కళింగ వైశ్య సంఘం పెద్దలు అంధవరపు సూరిబాబు, అంధవరపు హరినాథ్, అంధవరపు రఘురామ్, వడ్డి శ్రీనివాస్, అంధవరపు సుబ్బారావు, కోరాడ రమేష్, మల్లా కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్ చక్రవర్తి, కింతలి కొండలరావు, సిందిరి కృష్ణారావు, సూరు శంకరరావు, జామి భీమశంకర్, వడ్డి నాగేశ్వరరావు, ఊన్న రమేష్, కోరాడ ఈశ్వరరావు, అంధవరపు వెంకటరమణ, గుడ్ల చంద్రశేఖర్, అన్నం నాయుడు, పంతులు విజయ్, భార్గవ్, మోహనరావు, టిడిపి నాయకులు కరగాన భాస్కరరావు, కరగాన రాము, సీపాన రమేష్ కుమార్, సీపాన రమ, కొవ్వాడ సుశీల, రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కు ఘన నివాళి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా, రైతుబజారు అవరణంలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో రాజశేఖర్ రెడ్డి సుస్థిర స్థానం పొందారని, పేద ప్రజల కోసం రాజన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికి ప్రజలలో చిరస్మరణీయమని అన్నారు. వైయస్ఆర్ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు వర్తించేలా చేసిన మహామనిషి అన్నారు. వైయస్ఆర్ హాయంలో అర్హులందరికీ పించన్లు, పేదలకు ఇళ్లు, ఆరోగ్యశ్రీ, 108, విద్యార్థులకు పీజు రీయంబర్సుమెంట్, జిల్లాకు రిమ్స్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు



చేసారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందరరాజు, నూక సత్యరాజు, దుక్క రామక్రిష్ణ, పేడాడ వెంకటరావు, కాళ్ల సంజీవరావు, నేతింటి సిమ్మన్న, హనుమంతు గోవింద్, నేతింటి సింహాచలం, కాళ్ళ గణపతి, మండల వైయస్సార్ సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



రావికమతం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జన సైనికులు ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఫోటోను గ్రామంలో డీజే సౌండ్ సిస్టంతో ఊరేగించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకొన్నారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ సినిమా రంగంలో హిమాలయాలు అంత ఎత్తుకు ఎదిగిన తమ నాయకుడు రాజకీయంలో ప్రవేశించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారని కొనియాడరు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పేదల సంక్షేమానికి అలుపెరగని శ్రామికుడిగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కొత్తమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోటబొమ్మాళి లో వెలిసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి దేవస్థానంలో మండల జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మా ఐదు నాయకుడు పవన్ కళ్యాణ్ కు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాగోటి అనిల్ కుమార్, మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మరియు మండల ఉపాధ్యక్షులు పిల్లల చందు, ప్రసాద్, ఇలపండ రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు సందీప్, శ్రీను,రవి, కృష్ణ కార్యవర్గ సభ్యులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల ఢీ.. మహిళ మృతి



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు మండలంలో వడ్డివాడ వద్ద రెండు బైకులు ఢీకొనడంతో మురపాల రెయ్యమ్మ (41) మృతి చెందారు. ద్విచక్ర వాహన యజమానులు తంగి రామారావు నెయ్యల రామకృష్ణ లకు గాయాలయ్యాయి. బోరుభద్ర నుండి సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై తగ్గి రామారావు, రెయ్యమ్మ సంతబొమ్మాళి వైపు వెళ్తున్నారు. ముందు ఉన్న వాహనానికి ఢీకొట్టడంతో రెయ్యమ్మ మృతి చెందారు. సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు.

# స్వర్ణ యుగానికి చిరునామా..వైఎస్ ఆర్ పాలన

### సంక్షేమ పథకాలు ప్రదాత డా.వై.ఎస్.ఆర్
### మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: స్వర్ణ యుగానికి చిరునామా వైఎస్సార్ పాలన అని, రాష్ట్రం లో గల అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారిని ఆదుకున్న ప్రజానేత, దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు ఆయనను కొనియాడారు.వైయస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాశీబుగ్గ సంత మైదానం వద్ద గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా.సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మహానేత రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో దోహద పడ్డాయని తెలిపారు.అటువంటి గొప్ప నేతకు జన్మించిన ప్రజా నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాడని తెలిపారు.దేశం కనివినీ ఎరుగని స్థాయిలో సంక్షేమ పాలనను అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దేనని,ముఖ్యంగా జలయజ్ఞం,ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలు వైఎస్ ను ప్రజలకు దగ్గర చేశాయన్నారు.ఈ పథకాల అమలులో ప్రతిపక్షం నుంచి విమర్శలు ఎదురైనా,నిధుల సమస్య వచ్చినా ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తు చేశారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో కోటి ఎకరాలకు సాగునీరు అందించేలా జలయజ్ఞం పేరుతో 84 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి అపర భగీరథుడిగా ఖ్యాతి గడించారని,పేదలకు భరోసానిచ్చిన ఆరోగ్యశ్రీ లాంటి గొప్ప పథకాన్ని తీసుకొని వచ్చి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిదని తెలిపారు.ఈ క్రమంలోనే ఆయన "ఆరోగ్యశ్రీ" పథకాన్ని ప్రవేశపెట్టారని, ఆ కార్డును తీసుకుని రాష్ట్రంలో నచ్చిన ఆసుపత్రిలో ఉచితంగా కార్పోరేట్ వైద్యాన్ని అందుకునేలా పేదవాడికి భరోసా కల్పించారని అన్నారు. పేదరికం కారణంగా పిల్లలు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి వైఎస్ఆర్ శ్రీకారం చుట్టారని,ఆయన చూపిన బాటలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతులకు చెందిన విద్యార్థులు డాక్టర్, ఇంజినీర్ లాంటి ఉన్నత చదువులు చదివి విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు అంటే అది దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి చలవే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైసిపి నాయకులు హనుమంతు వెంకటరావు దొర,ఉంగ సాయి కృష్ణ, పైల చిట్టి, పీవీ సతీష్,బోర కృష్ణారావు,పాలిన శ్రీనివాసరావు,పప్పల.ప్రసాదరెడ్డి, గుజ్జు జోగారావు,బమ్మిడి సంతోష్ కుమార్,అంబటి ఆనందరావు,సవర సోమేష్,మార్పు.యుగంధర్,గొరోత్యాడి,పిచ్చుక అజయ్,ఆర్ష్ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పలాస కిడ్నీ ఆసుపత్రి ఆవరణలో గల వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ మంత్రి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## త్రిసభ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**- నామినేటెడ్ జాబితాను కమిటీ సభ్యులు అందజేసిన ఎమ్మెల్యే**

**- కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తక గుర్తింపు ఉంటుందన్న ఎమ్మెల్యే ఎంజీఆర్**




పాతపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ప్రధాన కమిటీ,అనుబంధ కమిటీలలో నామినేటెడ్ పదవుల భర్తీ కొరకు రాష్ట్ర పార్టీ నియమించిన త్రిసభ్య కమిటీ సమావేశానికి ఈరోజు శ్రీకాకుళంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హాజరై నామినేటెడ్ జాబితాను కమిటీ సభ్యులకు అందజేసిన పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు,పార్టీ కష్ట కాలంలో కష్టపడిన ప్రతీ నాయకుడికి,కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వాలని కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే తెలిపారు కమిటీ సభ్యులలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్,పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి,కలగ జగదీష్,ఎద్దు దాసు నాయుడు,నాగళ్ళ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



అరకులోయ, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్: అరకులోయ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆధ్వర్యంలో వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు జరిగాయి.అరకు లోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా.తనూజారాణి, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా. రవిబాబు,అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం జడ్పీటీసీలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గల వైయస్సార్ విగ్రహం వద్ద గిరిజన ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు జోహార్ వైయస్సార్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ గుమ్మా. తనూజారాణి,ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు,ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు.ఆదివాసుల ఆర్థికాభివృద్ధిలో రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు కీలక పాత్ర పోషించాయని వారు గుర్తు చేశారు.రాజకీయంలో విశ్వసనీయతకు విలువలు అద్ది రాజసానికి బాటలు వేసిన మహనీయుడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.అనంతరం ఎండపల్లి వలసలోని నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు శెట్టి.రోషిణి,చటారి. జానకమ్మ, ఎంపీపీ బాకా.ఈశ్వరి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెట్టి.వినయ్, పాంగి.చిన్నారావు,శెట్టి. అప్పాలు,పల్టాసింగ్.విజయ్ కుమార్,కమ్మిడి.అశోక్,ఎల్సీ. కిరణ్ కుమార్,దురియా. ఆనంద్ కుమార్,ముఖీ. సాంబయ్య,స్వాభి.రామ్మూర్తి, గుడివాడ.ప్రకాష్, రాంప్రసాద్, ధర్మనాయుడు, స్వాతి, రాందాస్,సుస్మిత,హరి, ప్రసాద్, సుక్ర,రామన్న, గురునాయుడు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్..

## మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్** :రాష్ట్ర ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆమదాలవలస బ్రిడ్జి డౌన్ లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఐదు సంవత్సరాల మూడు నెలలు పాలించి ఈవేళ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నరంటే ఆయన పరిపాలన దత్తత అన్నారు. ప్రతి ఒక్క వర్గానికి, ప్రతి ఒక్క పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఒక్క వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి అకుంఠిత దీక్షతో పారదర్శకమైన పాలనా వారసత్వాన్ని అందిపుచ్చుకొని గత ప్రభుత్వ హయాంలో పాలన అందించారని అన్నారు. జలయజ్ఞం ద్వారా సాగునీటిని అందించి అపర భగీరథుడుగా పేరుగాంచారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి 108, 104,ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం తదితర కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని అన్నారు. అనంతరం పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోనికి రావడానికి ఎలాంటి హామీనైనా ఇస్తాడని, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఏ హామీని నెరవేర్చడని మరోసారి ఆటో డ్రైవర్ల విషయంలో తేటతెల్లమైందని మాజీ స్పీకర్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో మంగళవారం ఆమదాలవలసలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం ద్వారా ఆటో డ్రైవర్ లు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఏదో విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఆటో ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న జిల్లాలో సుమారు 65,000 మంది రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల ఆటో డ్రైవర్ల బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారిందని, భార్య బిడ్డలను పెంచుకోలేక, పిల్లల చదువుల ఫీజులు కట్టలేక ఆటో ఈ ఏం ఐ లు కట్టలేని దీనస్థితికి చేరారని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాళ్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు లోకేష్ కాకి షర్టు వేసుకొని ఫోటోలు ఫోజులిచ్చి అమలు చేయలేని హామీలు ఇచ్చారని ఆయన అన్నారు. జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు 15000 భృతి కల్పిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదు సరి కదా ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడేశారని ఆయన అన్నారు. జీవో నెంబర్ 21 31 వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా 15000 భృతి ఇస్తామని ఎన్నికల హామీనీ వెంటనే అమలు చేయాలని ఏ నిబంధనలు లేకుండా అందరికీ వర్తింప చేసే విధంగా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో రవాణాపై రోడ్ టాక్స్ పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు యాక్సిడెంట్ వంటి ప్రమాదాలు సంభవించినప్పుడు జీవిత బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా ఆటో కార్మికుల ఖాతాలకి పదివేల రూపాయలు జమ చేసి వాళ్ళని ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, రాష్ట్ర కార్యదర్శి కె వి జి సత్యనారాయణ, రాష్ట్ర కళింగ కుల అధ్యక్షులు దుంపల లక్ష్మణరావు, జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

- సమస్య ఎక్కడో జనసేన అక్కడ..
- నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్..





**నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు అందజేశారు. అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ కు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించి, రాష్ట్ర అభివృద్ధికి అవినీతి లేని పాలనకు భగవంతుడు సహకారం అందించాలని, జనసేనని లక్ష్యాలను సాధించే వరకు దేవుని ఆశీర్వాదాలు అందాలని జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ తో పాటు వీరమహిళలు, జనసైనికులతో కలిసి పూజలు నిర్వహించారు. తామరపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు జనసేన కృషి చేస్తుందన్నారు. జన సైనికులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని నియోజకవర్గంలో తల్లిదండ్రులకు ప్రేరణ కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్యను అందిస్తారని, తన పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తానని నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ అన్నారు. పాఠశాలకు తెలుగు ఉపాధ్యాయులు నియమించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేయగా తన వంతు కృషి చేస్తానని ప్రవీణ్ హామీ ఇచ్చారు. సమస్యలపై జనసేన పోరాడుతుందని, సమస్య ఎక్కడుంటుందో జనసేన అక్కడ ఉంటుందని నియోజకవర్గంలో ప్రజా సమస్యల తమ దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గ ఇన్చార్జి పిలుపునిచ్చారు. అనంతరము మోక్షజ్ఞ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, జనసైనికులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. జనసేన పార్టీ అవినీతి లేని పాలన అందించేందుకు, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించాలనే సంకల్పముతో జనసేనని పవన్ స్థాపించిన పార్టీలో తామంతా సైనికులమని తాము ప్రజాసేవకు కట్టుబడి ఉన్నామని నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ జనసైనికులు వీర మహిళలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మాడలో కొండచిలువ హల్ చల్



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని నిమ్మాడ గ్రామంలో కొండచిలువ మంగళవారం హల్చల్ చేసింది. మంగళవారం పడిన భారీ వర్షాలకు ఆహారపు గిడ్డంగి సమీపంలో పొలాల్లో ఉండే సుమారు ఆరడుగుల పొడవు ఉండే కొండచిలువ రోడ్డుపైకి రావడంతో వాహనదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రాత్రి కావడంతో కొండచిలువ డివైడర్ సమీపంలో ఎటు నడవలేని పరిస్థితిలో ఉండటం చూసిన దగ్గర్లో ఉన్న పాములు పెట్టే వ్యక్తి దానిని జనసంచారం లేని ప్రదేశాల్లో విడిచి పెట్టేందుకు సంచిలో బంధించడంతో జనాలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా సమీపంలో బాలుర హాస్టల్ ఉండడం విశేషం.

## హెూంగార్డు కుమారుడు మెడికల్ (ఎంబిబిఎస్) సీటు సాధన

ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మెడికల్ సీటు సాధించిన హెూంగార్డు కుమారుని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా పోలీసు శాఖ,పాతపట్నం సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డు చక్క వాసుదేవరావు కుమారుడు శశిధర్ నాయుడు ఇటీవల నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి,ఎన్నారై ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విశాఖపట్నం లో ఎంబిబిఎస్ సీటును సాధించి తన సత్తా చాటుకున్నారు. ఈ క్రమంలో మెడికల్ సీటు పొందిన సందర్భంలో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ని శశిధర్ తన తల్లిదండ్రులు తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పేద కుటుంబ నుండీ,కష్టాన్ని జయించి,దృఢ సంకల్పంతో చదువుకుని మెడికల్ సిట్ సాధించడం అభినందనీయమని,ఇది పోలీసు శాఖలో పనిచేస్తున్న అధికారులకు,సిబ్బందికి ప్రేరణనిచ్చే విషయమని,హెూంగార్డుల కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది అని ఎస్పీ పేర్కొన్నారు. సందర్భంగా హెూంగార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వైద్య విద్యార్థిగా మెరుగైన వైద్యునిగా ప్రజలకు సేవ చేయాలని ఎస్పీ ఆకాంక్షించి,జిల్లా ఎస్పీ శశిధర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కొత్తమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోటబొమ్మాళి లో వెలిసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి దేవస్థానంలో మండల జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మా ఐదు నాయకుడు పవన్ కళ్యాణ్ కు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాగోటి అనిల్ కుమార్, మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మరియు మండల ఉపాధ్యక్షులు పిల్లలు చందు, ప్రసాద్, ఇలపండ రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు సందీప్, శ్రీను,రవి, కృష్ణ కార్యవర్గ సభ్యులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# సోషల్ ఆడిట్‌పై గ్రామసభలు



**సారవకోట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో గత ఏడాది ఏప్రిల్ ఒకటి 2024 వ సంవత్సరం నుండి ఈ ఏడాది మార్చే 31 2025 సంవత్సరం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నిధులు వినియోగం పై ఖర్చు చేసిన నిధులు గురించి మదనాపురం తొగిరి గ్రామ పంచాయితీలలో సోషల్ ఆడిట్ బృందం వారు క్షేత్రస్థాయిలో చేసిన పనులను విచారణలో తనిఖీలు నిర్వహించారు మదనాపురం పంచాయతీలో 59 లక్షల 16 వేల రూపాయలు వరకు వేతన దారులు కు అందినట్లు రికార్డుల్లో నమోదయిన్నాయి తోగిరి గ్రామ పంచాయతీ పరిధిలో 79 లక్షల రూపాయల వరకు నిధులు కర్చు జరిగాయి ఈ ఖర్చులపై క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించారు మంగళవారం గుర్తించిన విషయాలనుగ్రామసభలో వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు పొన్నాడ స్వాతి మోహనరావు చల్ల తాతయ్య పంచాయితీ సర్పంచులు కార్యదర్శులు మాజీ సర్పంచులు పిట్ట అప్పారావు కోనారి సింహాచలం పిట్ట సింహాచలం తండ్యాల సింహాచలం డిఆర్పీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అచ్చుతాపురం మండలం చీమలాపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బైలపూడి రామదాసు , కరెడ్ల ప్రకాష్ పైల రామనాయుడు, మోటూరు శ్రీ వేణి మాజీ సర్పంచ్ మామిడి శివ, అప్పారావు, జనపాల నూకరాజు, పైయ్యల గిరి, సియ్యద్రి రవి, పారిపల్లి శేషు, సియ్యద్రి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు కేక్ కట్ చేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. వేడుకలో బాణాసంచా, సంగీతం, రంగురంగుల అలంకరణలు, ఫోటో స్టాల్స్ ఏర్పాటు చేయడంతో గ్రామం మొత్తం ఉత్సవమయంగా మారింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఆనందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రజా సేవలను గుర్తుచేసుకుంటూ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకను విజయవంతంగా నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులకు స్ఫూర్తినిచ్చారు. ఈ ఘన వేడుక పవన్ కళ్యాణ్ అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచింది.

# సంక్షేమ పథకాల సృష్టికర్త డాక్టర్ వైయస్సార్

### మున్సిపల్ చైర్మన్ గిరిబాబు,పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు శ్రీధర్



**పలాస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల కు సృష్టికర్త దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ సంత మైదానం వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జల యజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంచినీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగు అందించిన మహానీయుడు డాక్టర్ వైయస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించారని గుర్తు చేశారు. ఆయన పథకాలను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొనసాగించారని ప్రస్తుత పాలకులు వాటిని ప్రజలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ పాలన స్వర్ణ యుగమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్లె వేణు,మరడ. భాస్కర్ రెడ్డి, జుత్తు నీలకంఠం,కూన. హేమాచలం, వేణుగోపాల్, బద్రి సీతమ్మ, పాలవలస. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

### -డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన కార్యక్రమం నిర్వహించిన జనసైనికులు

### - ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పుర స్కరించుకుని మండల కేంద్రంలో జనసేన నాయకులు రక్తదాన వైద్య శిబిరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి ఆవరణలోనూ, అదేవిధంగా స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ వద్ద జనసేన పార్టీ నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్, మండల జనసేన యూత్ అధ్యక్షుడు గాజుల శ్రీను ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 యూని ట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సంస్థ నిర్వాహ కులు రూ. 2 లక్షల సంవత్సర భీమా పత్రాలు అందజేశారు. అదే క్రమంలో గిరిజన ఉద్యోగ భవన్ వద్ద జనసేన పార్టీ నాయకుడు దూనబోయిన రమణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో నిర్వహించిన మరో రక్తదాన వైద్య శిబిరంలో 41 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమాలకు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరిట కేక్ కట్ చేసి, ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో జనసేన మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, జనసైనికులు గెడ్డం నాని, రాము, తరుణ్, సాయినిరంజన్, మధు, పెద బరడ పంచాయతీ జన సైనికుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో తెలియని వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని హరిశ్చంద్ర పురం, తిలారు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు పలాస జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ ఎం. సోమేశ్వరరావు తెలిపారు. మృతునికి సుమారు 50 సంవత్సరాలు వయస్సు ఉంటుందని, చామనఛాయ రంగు కలిగి ఉన్నాడని తెలిపారు. అతని చేతి దండ పై శ్రీను అనే పేరుతో పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు పలాస జి ఆర్ పి పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు మండలంలోని నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారన్నారు. అటువంటి మహానుభావులు ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి గోవింద్, ఎంపీపీ ప్రతినిధి మేరుగ అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, ఎంపీటీసీలు లోపింటు రాములు, బచ్చల సుధాకర్, వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్, మార్పు నాగభూషణ్, బుడ్డ మోహన్ రెడ్డి, రెయ్యి రామిరెడ్డి, నక్కట్ల నరేష్, ముదపు ఆనందరావు, బత్తిన పకీర్ తదితరులు పాల్గొన్నారు.

# పీ ఫోర్ కార్యక్రమం నిరుపేద కుటుంబాలకు వరం



**చింతపల్లి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** పి ఫోర్ కార్యక్రమం నిరుపేద కుటుంబాలకు వరమని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వి జయరాజ్ అన్నారు. మంగళవారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారు లు పనసల ప్రసాద్, జి బోడం నాయుడు లతో కలిసి మండలంలో పి ఫోర్ కార్యక్రమం యొక్క పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 14 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా దత్తత తీసుకునే విధంగా ప్రభుత్వం టార్గెట్ ఇవ్వడం జరిగింద న్నారు. ఇప్పటివరకు మండలంలో ఐదు వేల కుటుంబాలను మాత్రమే దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. 2030 నాటికి ప్రతి కుటుంబం బంగారు కుటుంబం గా మలచేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసి ల్దార్ ఆనందరావు, ఏ టి డబ్ల్యూ ఓ బి నాగ జయలక్ష్మి, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ గడుతూరి స్వర్ణలత, పంచాయతీ రాజ్ ఏ ఈ బాలకిషోర్, గృహ నిర్మాణ శాఖ డి ఈ రమణ బాబు, ఏ ఈ రాజారావు, సబ్ యూనిట్ అధికారి చిట్టిబాబు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎన్.టి.రామారావు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కిల్లో సాయిరాం



**అరకులోయ, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడుగా కిల్లో.సాయిరాం నియమితులయ్యారు.అరకు లోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గిరిజన యువ నాయకుడిని ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ మెంబర్ గా కూటమి ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మాజీ మంత్రి, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ కు నమ్మిన బంటు అయిన కిల్లో. సాయిరాంకు కూటమి ప్రభుత్వం ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఎంపిక చేసి ప్రకటించడం పట్ల నియోజకవర్గ యువతలో నూతనోత్సాహం నింపినట్టయింది.సీనియర్ యువ కార్యకర్త సేవలను టిడిపి అధిష్టానం గుర్తించడం అభినందనీయమని యువత పేర్కొంది.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన కిల్లో. సాయిరాం విలేకరులతో మాట్లాడుతూ తనను ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి,జిసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొరకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానన్నారు.ఎస్టీ కమిషన్ సభ్యుడిగా గిరిజనులకు తన వంతు సేవలు అందిస్తానని కిల్లో. సాయిరాం చెప్పారు.

# ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడు మహానేత " వై యస్ ఆర్ "



**చింతపల్లి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడంతో పాటు, ఆరోగ్య పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల హృదయా లలో చిరస్మరణీయునిగా స్థానం సంపాదించుకున్న వ్యక్తి మహానేత, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి అని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు విగ్రహానికి వైకాపా సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్నో ప్రజారోగ్య, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీ యునిగా నిలిచిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నేళ్లు పదవిలో కొనసాగామన్నది కాదు ఎంతమందికి మేలు చేసా మన్నదే ముఖ్యమన్న ఆలోచనతో రాజకీయాలక తీతంగా అందరికీ సంక్షేమ పథకాలతో పాటు, ఆరోగ్య పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిన వ్యక్తి వై ఎస్ ఆర్ అన్నారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి లోని రోగులకు రొట్టెలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పెదబరడ, తమ్మంగుల, ఎర్ర బమ్మల సర్పంచ్ లు సమిడి గోపాల్, సలిమితి లక్ష్మయ్య, ఎల్ పండయ్య, పెదబరడ, గొందిపాకల, అన్నవరం ఎంపీటీసీలు పి లోవరాజు, టి మోహన్ రావు, సూరిబాబు, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జెల్లీ హలియా రాణి, మాజీ ఎంపీపీ కవడం మచ్చమ్మ, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, వైకాపా మండల మాజీ అధ్యక్షుడు మోరి రవి, పార్టీ సీనియర్ నాయకులు వనగల బెన్నిబాబు, సాగిన గంగన్న పడాల్, అరడ గంగన్న దొర, ఎల్ మచ్చలింగం అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అనంతగిరి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం బొర్రా గుహలు లో అనంతగిరి మండల జనసేన ఉపాధ్యక్షుడు కొర్ర రమేష్ ఆధ్వర్యంలో 25 కిలోల కేక్ కట్ చేసి అన్నసంతర్పణ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు కూర రమేష్,సాయి,త్రినాధ్ ఆపన్న,వాసు,అఖిల్, సూర్య శ్రీను,గణేష్,రాజేష్, రాజు శ్రీను, చందు,రమేష్, నాయుడు, ప్రసాద్ , రాంబాబు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి



**అనంతగిరి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండల కేంద్రంలో రైతు బాంధవుడు పేదల పాలిట పెన్నిధి మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహానేతకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు అందజేయాలి అన్న దృక్పథంతో 108 ఆరోగ్యశ్రీ ఇందిరమ్మ ఇల్లు ఫీజు రియంబర్స్మెంట్ త్రిబుల్ ఐటీ స్థాపన వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి చెందుతుందని అన్నారు ఆయన అడుగుజాడల్లోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పథకాలను అందించిన తీరు రాష్ట్ర ప్రజలంతా చూశారని ప్రస్తుత ప్రభుత్వం అటువంటి పథకాలను కాపీ కొట్టి పబ్బం గడిపే పరిస్థితి ఉందని ఆమె అన్నారు పార్టీ నాయకులంతా ఏకతాటిపై నడిచి నియోజకవర్గంలో మరింత బలోపేతమయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూరు గంగన్నదొర, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు, మాజీ మండలాధ్యక్షుడు ఆనంద్,ప్రధాన కార్యదర్శి దోనేరు డేనియల్, ప్రధాన కార్యదర్శి గుజ్జలి మధుసూదన్ రావు ఉపాధ్యక్షులు పాడి కృష్ణమూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రేగబోయిన స్వామి, తదితరులు పాల్గొన్నారు

# గిరి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే పవన్ ధ్యేయం

## జనసేన నాయకులు రామదాసు



**డుంబ్రిగూడ, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు అన్నారు. మంగళవారం మండలంలోని కించుమండ గ్రామ పంచాయతీ కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి ఒకరినొకరు నోటి తీపి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చెందే విధంగా ఉప ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని ఆయన కృషి వల్ల గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డుంబ్రిగుడ మండల అధ్యక్షులు ధనేశ్వర రావు, కించుమండ పంచాయతీ జనసేన పార్టీ వార్డు మెంబర్ బుర్జ ముత్యాల నాయుడు, డుంబ్రిగుడ మండల కార్యదర్శి మల్లికార్జున్, ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి కొన్నోడి లక్ష్మణరావు, జనసేన పార్టీ నాయకుడు సమర్డి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరుగా వైయస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు గ్రూప్ విభేదాలు

**పెదబయలు, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఈరోజు జరిగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో గ్రూప్ విభేదాలు స్పష్టంగా కనిపించాయి పార్టీ మండల అధ్యక్షులు మజ్జి చంద్రబాబు. వివిధ పంచాయతీల పరిధిలో కార్యకర్తలు ముందుగాపూలమాల వేసి నివాళులు అర్పించారు మండల కేంద్రంలో ఉన్నటువంటి సీనియర్ కార్యకర్తలు నాయకులు అందుబాటులో ఉన్నప్పటికీ వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా చేపట్టడం పట్ల నాయకులు మధ్య గ్రూపు విభేదాలుబహిరంగ జరుగుతున్నట్లు బాటంగా కనిపిస్తున్నాయి ఈ కారణంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మండల కేంద్రంలో ఉన్న నాయకులు వేరువేరుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కులమేలవేసి నివాళులర్పించిన కారణంగా వర్గ విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నట్టు తెలుస్తుంది రోజు రోజుకు వైఎస్ఆర్సిపి పార్టీ బలహీనపడుతుంది తప్ప బలోపేతం కావడం లేదనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనంగా పేర్కొనవచ్చు జిల్లా స్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి నాయకులు స్పందించకపోవడం వల్ల మండలకేంద్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు వర్గయువేదాలకు కారణమవుతున్నారని పేర్కొనవచ్చు పార్లమెంట్ డివిజన్ స్థాయి నాయకులు స్పందించకపోవడం వల్లనే మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల మధ్య వర్గయుభేదాలు తలెత్తునట్లు పలువురు చేస్తున్నారు.

# రియల్ మీ 15టీ ఇండియాలో సన్నని ప్రీమియం డిజైన్, డ్యూయల్ 50 ఎంపీ కెమెరాతో తొలి ప్రదర్శన

**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:** రియల్ మీ అనేది భారత యువత లో అత్యంత పేరు గాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు దాని తాజా ఆధునీకరణ అయిన realme 15T% ని ప్రవేసపెట్టింది. 50MP ముందు మరియు 50MP వెనుక ఏ ఐ కెమెరా సెటప్‌తో ఈ విభాగంలో ఏకైక స్మార్ట్‌ఫోన్‌గా రూపొందించబడిన ఇది. అది ఫ్లాగ్‌షిప్-గ్రేడ్ ఏమోలెడ్ స్పష్టత మరియు అధునాతన మన్నికను అందిస్తూ, సొగసైన 7.79mm బాడీలో ప్యాక్ చేయబడిన భారీ 7000mAh టైటాన్ బ్యాటరీని కూడా కలిగి ఉంది. 4000 ఎం ఐ టి 4 ఆర్ సుకర్యాన్ని ం ఏమోలెడ్ , మీడియా టెక్ డిమెన్సిటీ 6400 మ్యాక్స్ 5+ ప్రాసెసర్, పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న IP66/68/69 నీటి నిరోధకత మరియు ప్రో-గ్రేడ్ డ్యూయల్ ఏ ఐ కెమెరాలు వంటి పురోగతులతో, realme 15T దాని విభాగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది.

## వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన పద్మనాభం నేతలు



**పద్మనాభం, సెప్టెంబర్ 2, మేజర్న్యూస్:** పద్మనాభం మండలంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు అందరూ కలిసి దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత పేద ప్రజల ఊపిరి అయినటువంటి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలు బాగు కొరకు మేలు కొరకు అనేక సంక్షేమ పథకాలతో పాటు రైతులు చిన్న సన్న గారు వ్యాపారస్తులు నిరుద్యోగ యువత ఉపాధి కొరకు పేద పిల్లల చదువులు కొరకు అనేక సంక్షేమ పథకాలను స్థాపించారని, ఉచిత విద్యుత్ జలయజ్ఞం 108 అంబులెన్స్ ఆరోగ్యశ్రీ, అవ్వ తాతలకు పింఛను, పేదవారికి పక్కా ఇల్లు , చదువుకునే పిల్లలకు ఉచిత విద్య, ఇవి దళితుల వారు అభయాసం తదితర పథకాలతో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వివిధ విభాగాల నేతలు, నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ ఎస్ విశ్వకర్మలో CATC-IV సి ఎ టి సి -4 శిక్షణా శిబిరం విజయవంతం

### 4(A) నావల్ మెడికల్ యూనిట్ ఎన్సిసి


### 395 NCC క్యాడెట్లకు INS విశ్వకర్మలో శిక్షణ

**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 2, మేజర్న్యూస్:** విశాఖపట్నం,ప్రజాశ్వాశ సెప్టెంబర్ 2: 395 మంది NCC క్యాడెట్లకు 10 రోజులపాటు నిర్వహించిన కాంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (CATC-IV) INS విశ్వకర్మలో విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరాన్ని 4(A) నావల్ మెడికల్ యూనిట్ NCC కమాండింగ్ ఆఫీసర్ సర్జన్ కమాండర్ ఎ.నరసింహరావు నేతృత్వంలో నిర్వహించారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి వచ్చిన క్యాడెట్లు క్రమశిక్షణ, డ్రిల్, యోగా, శారీరక సహనశక్తి, కమ్యూనికేషన్, నావిగేషన్, చిన్న ఆయుధాల వాడకం, ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, నావల్ ఓరియంటేషన్ తదితర అంశాల్లో కఠినమైన శిక్షణ పొందారు. అదేవిధంగా, డ్యామేజ్ కంట్రోల్, ఫైర్ ఫైటింగ్ మరియు INS విశ్వకర్మలో నిర్వహించిన ప్రాక్టికల్ వర్క్షాపుల ద్వారా నావికాదళ ప్రత్యేక శిక్షణ పొందుతూ, కష్టనష్టాలను ఎదుర్కొనే ధైర్యం, సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారు. సీనియర్ మరియు జూనియర్ NCC క్యాడెట్లు భుజానికి భుజం కలిపి సమాన హక్కులతో శిక్షణ పొంది, ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి వంటి NCC విలువలను ప్రతిబింబించారు. శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో క్యాడెట్లు సంగీతం, నృత్యం మరియు వివిధ ప్రదర్శనలు చేసి, స్నేహభావం మరియు సృజనాత్మకతకు నిదర్శనం చూపించారు. ముగింపు కార్యక్రమంలో మాట్లాడిన NCC గ్రూప్ హెడ్క్వార్టర్స్ విశాఖపట్నం గ్రూప్ కమాండర్ కమడోర్ సుమంత రాయ్ గారు, ఈ శిబిరం ద్వారా క్యాడెట్లు అలవర్చుకున్న క్రమశిక్షణ, బాధ్యత, దేశసేవ భావనలు వారికి భవిష్యత్తులో సైనిక లేదా సివిల్ జీవనంలో ఉత్తమ నాయకులుగా మారేందుకు దోహదపడతాయని అన్నారు.



## వాబుల్ డిస్ప్లేస్ భారతదేశపు అత్యంతపెద్ద టెలివిజన్తో చరిత్ర సృష్టించింది

**: వాబుల్ మాగ్జిమస్ సిరీస్ 116.5-ఇంచ్ గూగుల్ టీవీ 5.0 - విప్లవాత్మకమైన వాబుల్ 116.5-ఇంచ్ టెలివిజన్ 100 QLED డిస్ప్లేతో ఉంటుంది - భారతదేశంలోని పెద్ద స్క్రీన్ టెలివిజన్ మార్కెట్కు కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు 5184 డిమ్మింగ్ జోన్లతో కూడిన అత్యాధునికమైన మినీఎల్ఈడీ డిస్ప్లే ఇది - ఈ మాగ్జిమస్ సిరీస్ 116.5 ఇంచ్లు, 86 ఇంచ్లు మరియు 98 ఇంచ్లలో అందుబాటులో ఉన్నాయి**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్న్యూస్:** ఇండ్కల్ టెక్నాలజీస్కి చెందిన స్వదేశీ సాంకేతిక బ్రాండ్ వాబుల్ డిస్ప్లేస్, మాక్సిమస్ సిరీస్ 116.5-అంగుళాల గూగుల్ టీవీ 5.0 ను ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఇప్పటి వరకు భారత దేశంలో వినియోగదారులకు లభించిన అతిపెద్ద టెలివిజన్గా ఇది కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. ఈ సాంకేతిక అద్భుతం ఇతర బ్రాండ్ల కంటే (వాస్తవంగా) ముందుంది మరియు డిస్ప్లే టెక్నాలజీల రంగంలో వాబుల్ డిస్ప్లేస్ పరిశోధన మరియు ఆవిష్కరణలలో తన పట్టుని ప్రదర్శిస్తుంది. అంతర్జాతీయ బ్రాండ్లు పూర్తిగా ఆధిపత్యం చలాయిస్తున్న విభాగంలో ఒక భారతీయ కంపెనీకి ఇది ఒక ప్రత్యేకమైన ఘనత.

మాగ్జిమస్ సిరీస్ 116.5-ఇంచ్ల టీవీ భారతీయ గృహ వినోదానికి పూర్తిగా కొత్త పంథాను సృష్టిస్తుంది, ఈ భారీ పరిమాణంలో భారతదేశంలో మొట్టమొదటి QLED + MiniLED డిస్ప్లే టెక్నాలజీని కలిగి ఉంది, వాబుల్ డిస్ప్లేలను అధునాతన క్వాంటం డాట్ కలర్ ఖచ్చితత్వాన్ని 116.5 ఇంచ్లతో ఖచ్చితమైన Mini-LED బ్యాక్లైటింగ్తో కలపడంలో మార్గదర్శకంగా చేస్తుంది, అదే సమయంలో అపూర్వమైన స్మార్ట్ సామర్థ్యాలు మరియు లివింగ్ రూమ్లను ప్రీమియం వినోద ప్రదేశాలుగా మార్చే సజావుగా కంటెంట్ ఇంటిగ్రేషన్ కోసం ఈ స్కేల్లో Android 14తో తాజా Google TV 5.0 OSను ప్రారంభించింది. 240W 6.2.2-చానల్ అరే మరియు రెండు ప్రత్యేక వూఫర్ల శక్తితో నడిచే మాగ్జిమస్, ఆ అద్భుతమైన దృశ్య వైభవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్తుంది. ఇది థియేటర్-స్థాయి అనుభూతిని ఇంటి వద్దనే కలిగిస్తుంది. విస్తృతమైన డైనమిక్స్, క్రిస్టల్-క్లియర్ డీటైల్, చుట్టుముట్టే త్రీ-డైమెన్షనల్ సౌండ్తో కలిసి గృహంలోనే సంపూర్ణ సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తాయి 'భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్కు నేడొక చారిత్రాత్మక క్షణం" అని ఇండ్కల్ టెక్నాలజీస్ CEO ఆనంద్ దూబే అన్నారు. ఆయన తన మాటలు కొనసాగిస్తూ "మాగ్జిమస్ సిరీస్ 116.5-ఇంచ్ల టీవీ భారతదేశంలో అతిపెద్ద టీవీ మాత్రమే కాదు - ఇది నిర్ణీత ప్రమాణాలను సవాలు చేయడం మరియు భారతీయ వినియోగదారుల కోసం విజువల్ మరియు ఆడియో డెప్త్నెస్ యొక్క ప్రమాణాలను విపరీతంగా మెరుగుపరచడం అనే మా దార్శనికతకు నిదర్శనం. మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడమే కాదుబీ ప్రపంచంలోని అత్యంత అధునాతన సినిమా అనుభవాలకు పోటీగా ఉండే మంత్రముగ్ధులను చేసే గృహ వినోదానికి కొత్త శకాన్ని ఆవిష్కరిస్తున్నాము" అన్నారు.

మాగ్జిమస్ సిరీస్ ఆండ్రాయిడ్ 14 తో నడిచే గూగుల్ టీవీ 5.0 తో అద్భుతమైన QLED + MiniLED డిస్ప్లే టెక్నాలజీని మిళితం చేసి, అసాధారణ వీక్షణ వ్యవస్థను అందిస్తుంది.ఈ డిస్ప్లే 2000 నిట్స్ అద్భుతమైన గరిష్ట ప్రకాశాన్ని సాధిస్తుంది - ఇది భారతీయ మార్కెట్లో అందుబాటులో ఉన్న చాలా ప్రీమియం టీవీలను అధిగమించి - సినిమాటిక్ ఆడియో-విజువల్ అనుభవాల కోసం డాల్బీ విజన్ అట్మాస్ మద్దతుతో అసాధారణమైన HDR పనితీరును నిర్ధారిస్తుంది.ఈ టెలివిజన్ యొక్క 4K 144Hz నేటివ్ రిఫ్రెష్ రేట్ సామర్థ్యం దీనిని అల్టిమేట్ గేమింగ్ డిస్ప్లేగా ఉంచుతుంది, ప్రొఫెషనల్ గేమర్లు కోరుకునే ఫ్లూయిడ్, లాగ్-ఫ్రీ పనితీరుతో తదుపరి తరం కన్సోల్ గేమింగ్ మరియు PC కనెక్టివిటీకి మద్దతు ఇస్తుంది.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా నిర్వహణ



**తగరపువలస, సెప్టెంబర్ 2, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ప్రతి 21 రోజులకు రక్త మార్పిడి అవసరమయ్యే తలసేమియా పిల్లలు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారి కోసం, విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం చిల్లపేట 2వ వార్డులో ఒక "మెగా రక్తదాన శిబిరం"లి ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరం ద్వారా మొత్తం 53 మంది స్వచ్ఛంద రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సేవా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ మరియు భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల నాగ సందీప్ ప్రేరణతో, 2వ వార్డు జనసేన అధ్యక్షులు శ్రీ నీలపు శంకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, జనసైనికులు మరియు వీర మహిళల చురుకైన సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచకర్ల నాగ సందీప్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గారి కుమారుడు గంటా రవితేజ హాజరై, రక్తదాతలను అభినందించి, జనసేన పార్టీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

**అలాగే ఈ శిబిరానికి హాజరైన ప్రముఖులు:**

సీనియర్ టీడీపీ నాయకులు గాడు అప్పల నాయుడు జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం 2వ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మెసల సెక్రటరీ నలమ్ నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీ నర్సింగ్ వైస్ ప్రెసిడెంట్ చిన్న.

ఈ కార్యక్రమంలో జనసైనికులు, పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, మెగా అభిమానులు, వీర మహిళలు తదితరులు ఉత్సాహంగా పాల్గొని, రక్తదానం ద్వారా తమ సమాజసేవా భావనను చాటుకున్నారు.

## పద్మనాభంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**పద్మనాభం, సెప్టెంబర్ 2, మేజర్న్యూస్:** పద్మనాభం మండలంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం మార్కెటింగ్ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పొల్యూషన్ డైరెక్టర్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గ్రామాలు తాలూకా స్వరూపాలు మార్చారని చెప్పారు.జనసేన పార్టీలో ఉండే అట్టడుగు స్థాయి కార్యకర్తలు నుండి నాయకులు వరకు ఎప్పుడు ఎటువంటి పదవుల కోసం ఆశించకుండా ప్రతి ఒక్క జన సైనికుడు పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.అలాగే పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క జన సైనికులకు పార్టీ ఎప్పుడూ వారికి అండదండగా ఉంటుందని అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని యువకులు రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 వ వార్డు లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



ఆరిలోవ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ : స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణపురంలో 13 వ వార్డు అధ్యక్షులు సత్తాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కె.కె రాజు , విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరయ్యారు. అనంతరం వారి చేతులు మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పేదప్రజలకు చేసిన సేవలు మరువలేనివి,అందులో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షలాది మంది నిరుపేదల ప్రాణాలను కాపాడింది . ఫీజు రియంబర్స్మెంట్ ద్వార ఎంతోమంది పేద విద్యార్థులు గొప్ప గొప్ప చదువులు చదివించడం జరిగినదని కొనియాడారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బోణీ శివరామకృష్ణ,తూర్పు మహిళా అధ్యక్షురాలు కె. శిరీష,విగ్రహ నిర్వాహకులు వంకర బాబురావు,కాకర గోవిందు, తూర్పు ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడపాటి విక్టర్,వానపల్లి ఈశ్వరరావు, బేతా దుర్గారావు,సాగరిక,బేగం,ప్రసంగి వాసు,వనం వరలక్ష్మి,మంగరాజు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరం



ఆరిలోవ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ : ప్రభుత్వ బాలుర గృహంలోని బాలలకు నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ నట శిక్షణ శిబిరాన్ని ప్రారంభించింది. నవరస థియేటర్ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి పి. వి. రమణ మూర్తి ఆధ్వర్యంలో జీవీఎంసీ 13 వ వార్డు లో గల దీన దయాళ్ పురంలోని ప్రభుత్వ బాలుర గృహం మంగళవారం నట శిక్షణ శిబిరం మొదలయ్యింది. గృహం పరవేక్షకులు రమణ మూర్తి సహాయ సహకారాలతో సహాయ పర్యవేక్షకులు ఓ.వి. ఎల్. సత్యనారాయణ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. నవరస అధ్యక్షులు నాగనబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో రంగస్థల సీనియర్ నటి డి హేమ వెంకటేశ్వరి, గృహం ఉపాధ్యాయులు, రంగస్థలం నటుడు ఆర్. యశ్వంత్ పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్లుగా ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నవరస కార్యదర్శి పివిఆర్ మూర్తి తెలిపారు బాలలు ఎంతో క్రమశిక్షణతో నట శిబిరంలో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇచ్చే స్థాయికి సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. నట శిక్షణ శిబిరానికి అవకాశం కల్పించిన ప్రభుత్వ బాలుర గృహం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రెండు వారాలు ఈ శిక్షణ శిబిరంలో 28 మంది బాలురు తర్ఫీదు పొందనున్నారు.

# నేత్రదానం అవగాహన ర్యాలీ




తగరపువలస,సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ : నేత్రదాన పక్షం సందర్భంగా "ప్రతిరోజూ హీరోలు" అనే థీమ్తో, ఎన్. ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్- కంటి విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న తాగరపువలసలో నేత్రదానం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఒక నేత్రదాత గరిష్టంగా 10 మందికి దృష్టి బహుమతిని అందించగలడని, మరణానంతరం మన కళ్లకు మనకు ఉపయోగం లేకపోయినా, ఇతరులకు వెలుగు మరియు గౌరవంతో జీవించే అవకాశం ఇస్తాయని వైద్యులువివరించారు.ఈ సందర్భంలో నేత్రదాన ప్రమాణ పత్రాలు ప్రజలకు పంపిణీ చేయబడగా, నేత్రదానం వలన ముఖంలో ఎలాంటి వికారాలు రావు, మధుమేహం లేదా రక్తపోటు ఉన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు, నేత్రదానం ఏ వయసులోనైనా చేయవచ్చు, అలాగే అన్ని మతాలు నేత్రదానాన్ని పుణ్యకార్యంగా, మానవసేవగా ప్రోత్సహిస్తాయి అని స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో డా. పి.వి.సుధాకర్ (డీన్), డా.బి.వి.ఎస్. రత్నకుమారి (డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ మరియు కంటి విభాగం అధిపతి), ప్రొఫెసర్ బి. ధర్మరాజు , ప్రొఫెసర్ రాజేశ్వరి , విభాగంలోని ఇతర అధ్యాపకులు, ఎంబీబీఎస్ విద్యార్థులు, బి.ఎస్సి నర్సింగ్ విద్యార్థులు మరియు బి.ఎస్సి ఆప్టోమెట్రీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ ర్యాలీ ద్వారా నేత్రదానం చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ హీరోలుగా మారి, చీకటిలో ఉన్న వారికి వెలుగుని అందించవచ్చనే సందేశం విస్తృతంగా చేరవేయబడింది.

### జీవీఎంసీ1 వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు

# వైస్సార్‌కు నివాళులు



తగరపువలస సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : ఈ రోజు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 16 వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 1 వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు ఆధ్వర్యంలో తగరపువలస జంక్షన్ లో ఉన్న వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు... వైస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరావు,వెంపాడ వెంకట రమణ రెడ్డి,పందిరి విజయ్,చిల్ల వెంకట రమణ,చింతగుంట శివ,శివ రామకృష్ణ,జీరు శ్రీనివాస్ రెడ్డి, నీలాపు రాము రెడ్డి,దుంప సాయి రెడ్డి,తమ్మిన నర్సింగరావు,వెంకటరావు,బొద్దు నర్సింగరావు,సంతోష్,తదితర నాయకులు,కార్యకర్తలు,పాల్గొని నివాళులు అర్పించారు.

# టి.నగర్ పాలెం,మధురవాడలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం



భీమిలి రూరల్ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :భీమిలి నియోజకవర్గంలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను ఘన నివాళి ఈరోజు సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత..మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా లిగౌరవ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను),తన కుమార్తె సిరి సహస్ర(సిరమ్మ) భీమిలి నియోజకవర్గంలో టి.నగర్ పాలెం,మధురవాడ వద్ద ఉన్న వైస్సార్ విగ్రహాలకి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజవర్గ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు



కూర్మన్నపాలెం / గాజువాక సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల పూరమండపం జంక్షన్ మోర్ సెంటర్ వైయస్ఆర్ విగ్రహం వద్ద 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ అర్పించారు. వృద్ధులకు ,వికలాంగులకు , పారిశుద్ధ్య కార్మికులకు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేసిన వ్యక్తి వైఎస్సార్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేకపోయినా ప్రజల గుండెల్లో కొలువై ఉన్న దేవుడులా పూజిస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలిగారని ఆయన చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు. 87 వార్డు అధ్యక్షులు బొడ్డ గోవిందా, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ, గాజువాక జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ఎస్ పాపారావు, బొడ్డ సన్యాసిరావు, అతికిలశెట్టి రవి, గాజువాక సోషల్ మీడియా అధ్యక్షులు పిన్నింటి సంతోష్,బొడ్డేటి మోది నాయుడు, ఎల్‌జిసి నాయుడు, డి అప్పుడు, డి బ్రహ్మం, ఎస్ గణపతి, బుల్లెట్ రమణ, మార్పు గోవిందా, ఈర్ల శ్రీరాములు, బి నరసింహమూర్తి, ప్రగడ రాజు, కే కనక, దాకా సత్తిబాబు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# రాజన్న కు నివాళులు అర్పించిన భీమిలి నేతలు



భీమిలి సెప్టెంబర్ 2మేజర్ న్యూస్ : విశాఖ జిల్లా (పార్క్ హోటల్) మంగళ వారం దివంగత నేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఈరోజు విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో జరిగిన "వర్ధంతి కార్యక్రమం" మొదటిగా మద్దిల పాలెం కృష్ణా కళాశాల రోడ్డు వద్ద గల పార్టీ కార్యాలయం లో అనంతరం పార్క్ హోటల్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన విశాఖ జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు (వైస్ యంపిపి) బోని బంగారు నాయుడు, విశాఖ జిల్లా క్వారీ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు (సింగధబంద పంచాయతీ మాజీ సర్పంచ్) మద్దిల వెంకట రమణ. భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ బొడ్డు దుర్గారావు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ పాల్గొని నివాళులు అర్పించారు.

# భీమిలి మండల కార్యాలయం పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన గంటా



భీమిలి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం ఉదయం భీమునిపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో చేపట్టబోయే అభివృద్ధి పనుల విషయమై పరిశీలన చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, మండల అధికారులు మరియు మండలంతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.